




SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

# ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటి

విజయవాడ, గురువారం 3-2-1966 THE ANDHRA PATRIKA


# పదే పదే కరువుభత్యం పెంచరాదనే వాద

## జీవన వ్యయం పెరిగినప్పుడల్లా వేరు విధంగా సహాయం

### ఢిల్లీ చర్చలలో ముఖ్యమంత్రులకు విజయం: లోగడ యిచ్చిన వాగ్దానంమాత్రం అమలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:

జీవనవ్యయం పెరిగినందుకల్లా కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరువు భత్యాన్ని హెచ్చించడం మంచిదికాదనే వాదంపై కేంద్రాన్ని ఒప్పించడంలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు నేడు కొంతవరకు విజయాన్ని సాధించారు

1965 డిసెంబర్ నుంచి కరువు భత్యాన్ని పెంచగలమని తమ సిబ్బందికి ఇచ్చిన మాటను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి నిలబెట్టుకొన్నప్పటికీ, ఇకముందు అలా చేయరాదని వారు నొక్కి చెప్పారు

12 మాసాలకాలంలో జీవనవ్యయ సూచిలో సరాసరి పదిపాయింట్లు పెరుగుదల సంభవించినందువల్ల కేంద్రప్రభుత్వోద్యోగుల కరవుభత్యాన్ని తరచుగా పెంచడాన్ని కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు వ్యతిరేకించారు.

వారు నేడు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి.టి.కృష్ణమాచారితో రెండుగంటల 45 నిముషాలసేపు చర్చలు జరిపి, తమవాదాన్ని కేంద్రం ఆమోదించేటట్లు చేయడంలో కొంతవరకు కృతకృత్యులైనారు.

జీవనవ్యయం సూచిలో పది పాయింట్లు పెరిగినందువల్ల 1965 డిసెంబర్ నుంచి కరవు భత్యాన్ని పెంచగలమని కేంద్రం తన సిబ్బందికి ఇచ్చిన మాటను ఈ సారికి నిలబెట్టుకొనాలని ఈ చర్చలలో అంగీకారం కుదిరింది.

అయితే భవిష్యత్తులో జీవనవ్యయ సూచిలో పెంపు సంభవించినప్పుడు కరవు భత్యాన్ని వెనువెంటనే పెంచరాదని కూడా అంగీకారానికివచ్చారు. పది పాయింట్లు పెరుగుదలతో కరవుభత్యం హెచ్చింపును జతపరచే పద్ధతిని విడనాడడానికి అవసరమైన చర్యలను కేంద్రం తీసుకొనాలని కరవుభత్యం పెంపుకు బదులుగా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని సమావేశంలో భావించారు. ఈ ప్రత్యామ్నాయ పద్ధతులవల్ల సమాజంలోని ఇతర వర్గాలవారిపై అదనపు బరువు పడకుండా ప్రభుత్వోద్యోగులకు వాస్తవికమైన లాభం చేకూరగలదని భావించారు.

రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం, గత రెండు మూడు సంవత్సరాలలో తమ సిబ్బంది నేరనాల స్కేళ్ళలో తీసుకొనివచ్చిన హెచ్చింపులకు అనుగుణంగాను, సరాసరి పరిస్థితికి అనుగుణంగాను కరవు భత్య రేట్ల విధానాన్ని స్వతంత్రంగా పరిశీలించే పద్ధతిని కొనసాగించడానికి అంగీకరించారు.

#### రాష్ట్రాల వ్యయంలో కొంత కేంద్రం భరించాలి

ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, రాజస్థాన్ ముఖ్యమంత్రులు, మహారాష్ట్ర మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ ఆర్థికమంత్రులు నేడిక్కడ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సచీంద్ర చౌధురిని కలుసుకొని రెండు గంటల 45 నిముషాలసేపు ఆయనతో చర్చలు జరిపారు.

కేంద్రప్రభుత్వ సిబ్బందికి వెంటనే కరువుభత్యాన్ని హెచ్చించాలన్న కేంద్ర ప్రతిపాదన పరిణామాలను గురించి వారుప్రధానంగా చర్చించారు.

కేంద్రప్రభుత్వ సిబ్బందికి కరవుభత్యాన్ని హెచ్చించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రులు, ఆర్థికమంత్రులు అభ్యంతరం తెలుపలేదు. కాని కరవుభత్యాన్ని కేంద్రం ఏ మాత్రం పెంచినా తమ భత్యాలను హెచ్చించాలని రాష్ట్రప్రభుత్వాల సిబ్బంది కూడా కోరే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

రాష్ట్రాల వనరులు చాలా తక్కువగా ఉన్నాయని అందుచేత రాష్ట్రప్రభుత్వాలు తమ సిబ్బందికి ఇవ్వదలచే అదనపు కరవు భత్యంలో కొంత భాగాన్ని కేంద్రం భరించాలని వారు కోరారు.

జీవనవ్యయం అనవసరంగా పెరగకుండా నిరోధించడానికి గాను అధికోత్పత్తిని సాధిం

(మిగతా 3 వ పేజీలో)

### వాగ్దానాలకు మించి కేరళకు బియ్యం సరఫరా

#### శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : గత రెండు నెలల్లో కేరళకు తన వాగ్దానాలకుమించే ఆంధ్రప్రదేశ్ సరఫరా చేసిందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ అన్నారు.

15 వేల టన్నుల మాత్రమే సరఫరా చేయవలసి ఉండగా డిసెంబర్‌లో కేరళకు 15800 టన్నుల బియ్యం పంపామని ఆయన అన్నారు.

జనవరిలో 25 వేల టన్నుల బియ్యం పంపవలసి ఉండగా, స్వర్గీయ శాస్త్రి అభ్యర్థనపై 15 వేల టన్నులకు పెంచి, చివరకు 38,500 టన్నుల బియ్యం కేరళకు పంపామని ఆయన వివరించారు.

ఇదివరలో అదనంగా సరఫరా చేసిన 10 వేల టన్నులను ఈ నెల సరఫరాలో వర్తుబాటు చేయవలసి ఉన్నదనీ, అయితే ఈ నెల సరఫరాను 30 వేల టన్నులకు పెంచవలసిందని ప్రధాని తమను కోరారనీ, ఆ విషయం రాష్ట్ర అవసరాలదృష్ట్యా పరిశీలించవలసి ఉన్నదనీ ఆయన అన్నారు.

గత సంవత్సరం రాష్ట్రంలో 48 లక్షల టన్నులు పండగా ఈ ఏడు 34 లక్షల టన్నులే పండిందనీ, తదితర ధాన్యాల పంట కూడా తగ్గిందనీ ఆయన వివరించారు.

రిపబ్లికు ఉత్సవాలలో పాల్గొనడానికి వచ్చిన జపాన్ సర్వకులకు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి జనవరి 31 న తేనీటి విందు చేశారు. ఆ సందర్భంలో పంజాబ్ సర్వక బృందంతో చేరి శ్రీమతి ఇందిరాగాంధి స్వయం చేస్తున్న దృశ్యం.

## రైల్వే స్టేషన దోపిడి: బస్సులపై రాళ్లు

### కేరళలో విద్యార్థుల ఆగడం: పోలీసులచే బెత్తాల ప్రయోగం

తిరువేంద్రం, ఫిబ్రవరి 2:

కేరళలో ఎక్కువ బియ్యం రేషనికోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులు నూడవ రోజుగా నేడు కూడా తిరగతులకు గైరు హాజరయ్యారు ఇక్కడికు 20 మైళ్ళ దూరంలోవున్న వర్కాల రైల్వేస్టేషనపై దాడిజరిపి లూటీచేశారు అలెప్పీలో ప్రభుత్వానికి చెందిన ఒక జీపుకారును దగ్ధంచేశారు.

తిరువేంద్రం, కాలికట్, త్రిచూర్, క్విలన్, కొట్టాయం లలో ప్రభుత్వ రవాణా బస్సులపై విద్యార్థులు రాళ్ళవర్షాన్ని కురిపించారు. కైర్లలోగాలి తీసివేశారు. ఈ పట్టణాలలో ప్రదర్శకులపై పోలీసులు లాఠీలను, బెత్తాలను ప్రయోగించారు.

ఆహార ఆందోళన సందర్భంగా తిరువేంద్రంలో విద్యార్థులు బస్సులపై రాళ్లు రువ్వగా పోలీసులు వారిని బెత్తాలతో కొట్టారు. పాలిటెక్నికువద్ద విద్యార్థులపై పోలీసులు లాఠీలుఉపయోగించారు. తిరుగుబాటు కాంగ్రెసు వంటర్లు 20 మంది నవీ వాలయం వద్ద పికెటింగ్ జరిపారు. వర్కాల రైల్వేస్టేషన్‌ను విద్యార్థులు దోపిడీచేశారు.

నగరంలో పెక్కుకళాశాలల విద్యార్థులు తరగతులకు హాజరుకాలేదు. రెండు పాటశాలలకు చెందిన విద్యార్థులు వడుస్తున్న బస్సులపై రాళ్లురువ్వగా పోలీసులు బెత్తాములతో విద్యార్థులను కొట్టారు. ఈ సంఘటనలను పురస్కరించుకొని పాలిటెక్నికు, ఒకపైన్యూనుంచి మొత్తం 30 మంది విద్యార్థులని పోలీసులు తొలగించారు.

త్రివేంద్రంకు 20 మైళ్లలోగల వర్కాల రైల్వేస్టేషన్‌పై నేటి ఉదయం కొంతమంది రాళ్లురువ్వి, తర్వాత దోపిడీ చేసినట్లు ఇక్కడకు అందిన అధికార సమాచారంద్వారా తెలుస్తున్నది. వివరాలు వెంటనే తెలియలేదు.

త్రివేంద్రం—క్విలన్ సెక్షన్‌లో నేటి ఉదయం 10 గంటల తర్వాత రైళ్లు తిరగడం లేదు.

మద్రాసు—త్రివేంద్రం ప్యాసింజర్, ఎర్నాకులం—త్రివేంద్రం ఎక్స్‌ప్రెస్‌ను క్విలన్‌కు 12 కిలోమీటర్ల దూరంలో గల పడమూరు వద్ద ప్రదర్శకులు నిలిపివేసినట్లు తెలుస్తున్నది.

వర్కాల రైల్వేస్టేషన్‌పై దాదాపు 300 మంది విద్యార్థులు దాడిచేసినట్లు తెలుస్తున్నది. వారు కేబిన్‌ను పాడు చేశారు. ప్లాటుఫారంపై వున్న కొన్ని పార్శిళ్లకు నిప్పుపెట్టారు.

ఈ ప్రాంతంలోవున్న దుకాణాల నన్నిటినీ వెంటనే మూసివేశారు. బస్సుసర్వీసును రద్దుచేశారు.

#### కొట్టాయంలో

కొట్టాయం, ఫిబ్రవరి 2 : ఇక్కడ కేరళ భూషన్, పత్రికా కార్యాలయం ముందునుంచి వెడుతున్న బస్సుపై విద్యార్థులు నేటి మధ్యాహ్నం రాళ్లురువ్వగా, గుంపులను చెదరగొట్టడంకు పోలీసులు బెత్తములతో వారినికొట్టారు.

పోలీసులు బెత్తములతో కొట్టడం ప్రారంభించగానే అల్లరిమూకలు సమీపాలోని పాటశాల ఆవరణలోకి, పత్రికా కార్యాలయంలోకి పారిపోయారని పోలీసులు చెప్పారు.

పోలీసులు దూకుడుగా తమ కార్యాలయం

(మిగతా 3 వ పేజీలో)

## పార్లమెంటు బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 14 న ప్రారంభం

### తాష్కెంట్ ప్రకటనపై ఉభయ సభల్లో చర్చకు రాగలఅవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: పార్లమెంటు బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 14 న ప్రారంభమవుతుంది. ఈ సమావేశం ప్రధానంగా ఆర్థిక వ్యవహారాలపై చర్చకే ఉద్దేశింపబడినా తాష్కెంట్ ప్రకటనపై చర్చకు తగు వ్యవధి లభించగలదనే భావించటం జరుగుతున్నది. రైల్వే బడ్జెట్‌ను ఫిబ్రవరి 15 న ప్రతిపాదిస్తారు. సాధారణ బడ్జెట్ ఈ నెల చివరి రోజున ప్రతిపాదించటం జరుగుతుంది.

ఉభయసభ సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ఇచ్చే సందేశంపై లోకసభ 16 నుంచి 22 దాకా, రాజ్యసభనుంచి 23 దాకా చర్చిస్తాయి.

బడ్జెట్‌పై లోకసభలో మార్చి 8 నుంచి 14 దాకా , రాజ్యసభలో 10 నుంచి 17 దాకా చర్చ జరుగుతుంది. రైల్వే బడ్జెట్‌పై దిగువ సభలో ఫిబ్రవరి 24 నుంచి మార్చి మూడు దాకా, ఎగువ సభలోను చర్చ జరుగుతుంది.

ద్రవ్యపు బిల్లుపై లోకసభలో ఏప్రిల్‌లో 25 నుంచి మూడు రోజుల పాటు చర్చ జరుగుతుంది

మార్చి నుంచి వాయిదా వారాల పాటు వివిధ మంత్రిత్వశాఖల పద్దులను లోకసభ ఆమోదిస్తుంది

1966—67 కేరళ రాష్ట్ర బడ్జెట్‌ను మార్చి4నలోకసభలో ప్రవేశపెడతారు దానిపై రెండురోజులు చర్చ జరుగుతుంది

### న్యూయార్క్ వస్తు మార్కెట్

| | |
|---|---|
| న్యూయార్క్, | ఫిబ్రవరి 2: |
| ప్రారంభం ధర | 26.65 |
| ముగింపు ధర | |

## భారత్, పాక్‌లకు అమెరికా అభివృద్ధి ఋణం

### కాంగ్రెస్‌కు జాన్సన్ సిఫారుసు

వాషింగ్టన్, ఫిబ్రవరి 2:

భారత, పాకిస్తాన్‌లకు అభివృద్ధి ఋణాలను మంజూరు చేయాలని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నిన్న కాంగ్రెసును కోరుతూ, యీ ఉభయ దేశాల మధ్య మైత్రీ సంబంధాల స్థాయిలో ఇంతవరకు జరిగిన కృషినిమాన్తి, ఆశాజనకంగానే ఉన్నదని పేర్కొన్నారు.

భారత్, పాకిస్తాన్‌లతోపాటు టర్కీ, కొరియా, నైజీరియా దేశాలు వచ్చే జూలైనెలనుంచి ప్రారంభమయ్యే ఆర్థికసంవత్సరంలో 66.5 కోట్ల డాలర్ల సహాయాన్ని కోరాయి. దీనిలో పాటికి పదింట తొమ్మిది వంతులు సహాయం లభ్యం అవుతుంది.

దక్షిణాసియా దేశాలు అభివృద్ధిచెందవలసిన ప్రాముఖ్యతను అమెరికా చాలకాలం క్రితమే గుర్తించిందని ఆయన అన్నారు.

గత సంవత్సరం భారత, పాకిస్తాన్‌ల మధ్య జరిగిన పోరాటాన్ని ప్రస్తావించి ఇలా అన్నారు : "ఇందువల్ల యీ రెండు దేశాలకు ఆహారంతప్ప, ఇతరవిధమైన సహాయాలన్నిటినీ నిలిపివేయవలసి వచ్చింది.

"మనం యిచ్చే సహాయం యీ రెండు దేశాలూ ఆయుధోత్పత్తి పోటీకి వినియోగించడాన్ని అంగీకరించం లేదా, వీరి మధ్య తిరిగి సంఘర్షణ జరగదన్న విశ్వాసం మనకు కలిగేవరకు సహాయాన్ని పునరుద్ధరించం.

"మొదట సమితిలోను, తర్వాత తాష్కెంట్‌లోను యీ దేశాలు మైత్రిసాధనకు చేసిన కృషిచూస్తే, ఉభయులూ శాంతిమార్గాన్నే అనుసరించారన్న విశ్వాసం ఏర్పడుతోంది. ఈ విశ్వాసం యదార్థం కాగలదన్న ఆశాభావంతో ఆ దేశాలకు అభివృద్ధి ఋణాలను యివ్వవలసినదిగా కోరుతున్నాను."

మద్రాసు, ఫిబ్రవరి 1 : మద్రాసు రాష్ట్రంలో జిల్లాజడ్జీలు పదవీవిరమణ చేయవలసిన కాలపరిమితిని 58 సంవత్సరాలకు పెంచటం జరిగిందని నేడు రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి భక్తవత్సలం ప్రకటించారు.

ఏమి జీవితం?

"మేము కాస్టెనూ తికపోయినా పరవాలేదు. బాలు మూడోస్థానమో, నాలుగోస్థానమో తప్పక వుండాలి."

## ఘారత్, పాక్ సేనల ఉపసంహారం

### ప్రథమ ఘట్టం సమాప్తమైనదని జనరల్ హర్‌బక్ష్ సింగ్ ప్రకటన

చండీఘ్, ఫిబ్రవరి 2 : ఆధిన ప్రాంత శ్రేణి పొడవునా భారత్— పాకు సేనల ఉపసంహరణలో ప్రథమదశ సమాప్తమైనదని పశ్చిమ మండల సేనాని లెఫ్టినెంట్ జనరల్ హర్‌బక్షుసింగ్ నేడిక్కడ ప్రకటించారు

పంజాబ్‌రాష్ట్ర కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, పోలీసు సూపరింటెండెంట్ల సమావేశంలో మాట్లాడుతూ, ఫిబ్రవరి 9వ తేదీ సాయంత్రం 6 గంటలకు సేనల ఉపసంహరణ పూర్తి అవుతుందనీ, ఆ విమ్మట పౌరులు ఆ ప్రాంతాలకు తిరిగి వెళ్లవచ్చునని, ఆయన వివరించినట్లు తెలుస్తున్నది

ఈ సమావేశానికి రావలసిందిగా జనరల్ హర్‌బక్షుసింగ్‌ను పంజాబ్ ప్రభుత్వం ఆహ్వానించింది.

కొన్ని విశ్లిత ప్రదేశాలలో శత్రు సేనలతో పోరాటం,పాకిస్తాన్ ముందుం చేసుకొన్న పథకం ప్రకారం తలపెట్టిన దురాక్రమణను నిరోధించటం అనే లక్ష్యాల విషయంలో భారత్ అనుకున్న ఫలితాలు సాధించిందని ఆయన వివరించారు.

ఇటీవలి పోరాటంలో వివిధ రూపాలలో పంజాబ్ ప్రభుత్వం నుంచి సైనిక బలగాలకు లభించిన సహకారానికి ఆయన కృతజ్ఞత తెలిపారు పౌరులపట్ల తమ కృతజ్ఞతాభావాన్ని కూడా ఆయన ప్రత్యేక సందర్భాలలో

#### వెండి ధర కిలోకు రు. 42 పెరుగుదల

బొంబాయి, ఫిబ్రవరి 2 ఇదివరలో ఎన్నడూ లేనంతగా గతరెండు రోజులలో వెండి ధరకిలోకు42రూపాయలు పెరిగింది బొంబాయిలో నేడు కిలోగ్రాము ధర 405 రూపాయలు గత సంవత్సరం ఫిబ్రవరికంటే ఈ దేడు ధర కిలోకు 132 రూపాయలు పెరిగింది.

అంతర్జాతీయ బాధ్యతగా స్వీకరించి దురాక్రమణను ఎదుర్కొనటంలో ఉత్తర వియత్నాంకు సోవియట్ యూనియన్ మహాయుద్ధ చేయగలదని శ్రీ పొడ్గోర్నీ తమ సందేశంలో తెలియజేశారు.

మండలిలో వియత్నాం విషయమై చర్చింతటానికి వీలు లేదని రష్యా ప్రతినిధి పట్టుబడుతున్న సమయంలోనే మాస్కోలో శ్రీ పొడ్గోర్నీ ప్రకటన విడుదల చేశారు.

ఎనోయ్‌పై తాత్కాలికంగా బాంబులను వేయటం నిలిపివేసినప్పటికీ, అమెరికా

అమెరికా తిరిగి ఘోరమైన యీ బాంబుల వర్షాలకు పాల్పడినట్లయితే, అమెరికా పరిస్థితి ఏర్పడింది. అమెరికా చర్యలనుబట్టిచూస్తే ఆ దేశం చెప్పే మాటలకు, చర్యలకు పొంతన కుదరటం లేదని తెలుస్తున్నది అని శ్రీ పొడ్గోర్నీ అన్నారు.

## ఆహార పరిస్థితిపై ముఖ్యమంత్రుల చర్చ

### ఈ నెల 13 న ఢిల్లీలో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: కైరూర్ కాంగ్రెస్ సమావేశాలు పూర్తిఅయిన తరువాత యీ నెల 13 వ తేదిన వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు యిక్కడ సమావేశమై దేశంలోని ఆహార పరిస్థితిని గురించి చర్చిస్తారు. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి యీ సమావేశంలో పాల్గొనవచ్చు

## హెలికాప్టర్ కూలి 25 మంది మృతి

### ఢాకా సమీపంలో దుర్ఘటన

ఢాకా, ఫిబ్రవరి 2· పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ప్రయాణికుల హెలికాప్టర్ నేడు ఇక్కడికి 45 మైళ్ళ దూరంలో కూలిపోయిన ఫలితంగా 25 మంది మరణించినట్లు ఇక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

హెలికాప్టర్‌లోని వారందరూ మరణించారు.

తూర్పు పాకిస్తాన్‌లో హెలికాప్టర్లను ప్రయాణికుల సర్వీసులలో నడుపుతున్నారు.

—o—

తెల్లిచేరి, ఫిబ్రవరి 2· నేడు ఉదయం ఇక్కడికి 22 మైళ్ళ దూరంలోని చెట్టిపట్టి వద్ద రెండు ప్రయాణికులు బస్సులు ఢీకొన్న సందర్భంలో 23 మంది గాయపడ్డారు



శ్రీ ఏం. ఎస్. లక్ష్మీనరసయ్యగారు జనవరి 28వ తేదీన మేనేజర్లలో హైదరాబాద్ జిల్లా 1965–66 క్రీడోత్సవాలను ప్రారంభించారు

# కాశ్మీర్‌పై మధ్యవర్తిత్వం: బ్రిటన్ అనర్హత: విల్సన్ వివరణ

లండన్, ఫిబ్రవరి 2:

కాశ్మీర్ వివాదంలో తమ ఏ పక్షాన్ని సమర్థించినా, తమను రెండవ పక్షం శత్రువుగా పరిగణిస్తుందన్న కారణంగా, భారత్ పాకిస్తాన్ దేశాల పక్షాన యీ విషయంలో మధ్యవర్తిత్వం నెరపడం తమకు సాధ్యపడదని బ్రిటిష్ ప్రధాని విల్సన్ తెలిపారు

కామన్స్ సభలో నిన్న కన్సర్వేటివ్ ప్రతిపక్ష సభ్యుడు ఎడ్వర్డ్ హీత్ చేసిన విమర్శకు సమాధానమిస్తూ విల్సన్ పై రీతిగా చెప్పారు

భారత్, పాకిస్తాన్‌ల మధ్య సంక్షుభిత పరిస్థితి నెలకొనివున్న సమయంలో శ్రీ విల్సన్ చేసిన ఒక ప్రకటనవల్ల భారత్, బ్రిటన్‌ల మధ్య సంబంధాలు బాగా దెబ్బతింటాయనీ, శ్రీ విల్సన్ గానీ, ప్రభుత్వంగానీ మధ్యవర్తిగా వ్యవహరించడం ఈ ప్రకటనవల్ల అసాధ్యమైందనీ, హీత్ తెలిపారు భారత, బ్రిటన్‌ల మధ్య తలెత్తిన సమస్యా ద్వారా సంబంధాలను దెబ్బతీసుకోవడానికి ప్రభుత్వము, ప్రధాని తమ శక్తికొలది ప్రయత్నాలు చేయాలని ఆయన పలువురన్నారు

ఈ విమర్శకు విల్సన్ సమాధానం ఇస్తూ పలువురన్నారు 'భారత, బ్రిటన్‌ల మధ్య సంబంధాలను మెరుగుపరచుటకేమేమి చేయగలిగి ఉంటే అవన్నీ మేము పూర్తిగా గుర్తించాం. మేము చేసిన ప్రకటన ఒప్పు అనీ, ఆ పనులలో మధ్యవర్తిగా వ్యవహరించకపోవడానికి అదేకారణమనీ మీరు చెప్పే విషయంతో మేము ఏకీభవించను.

"ఈ రెండు కామన్వెల్త్ రాజ్యాలతో సంబంధించిన విషయం ఏమంటే— ఒక పక్షాన్ని సమర్థిస్తే ఇతరులకు మనం శత్రువులవుతాం ఇందువల్ల కాశ్మీర్ విషయంలో మనం మధ్యవర్తిగా వ్యవహరించడం అసాధ్యమై పోయింది

ఆస్ట్రేలియాలో ఇటీవల హీత్ జరిపిన పర్యటనను ప్రస్తావించి, విల్సన్ ఇలా అన్నారు "భారత్, పాకిస్తాన్ దేశాలకు మీరు వెడుతూ, కాశ్మీరు సమస్యను మీరొక్కరే పరిష్కరించేయగలన్న పెద్ద ఆశతో ఉన్నారు కాని అది ఎంత కష్టమైనదో నాకు వెంటనే తెలిసింది".

భారత, పాకిస్తాన్‌లమధ్య సంప్రదింపులకు సంబంధించి విల్సన్ గతంలో వివరించ కాదన్ని కన్సర్వేటివ్ సభ్యుడు శ్రీ టిరెన్స్ క్లార్క్ పేర్కొన్నారు. తమతో చర్చలు జరపేందుకు రోడేషియా ప్రధాని ఇయాన్ స్మిత్‌ను తాష్కెంట్ అప్పగించే విషయాన్ని విల్సన్ పరిశీలిస్తారాని ఆయన వ్యంగ్యంగా అడిగారు

విల్సన్ ఇందుకు జవాబు యిలా ఇచ్చారు: "కాశ్మీర్‌పరిస్థితిపై యుద్ధం జరిగేసమయంలో నాకు కామన్వెల్త్ సభ పూర్తి సహకారం ఉన్నదని అనుకున్నాను ఈ విషయాన్ని నేను అప్పుడే చెప్పాను మంత్రి వర్గ తీర్మానం ప్రారంభించాక, వాటిని లక్ష్యపెట్టకుండా సమర్థించడం సాధ్యమనీ, మన భావాలు విడవాడలనీ, మనం భావించాం అందుచేత నే యుద్ధ విరమణను సమర్థించేందుకు మనం జోక్యం చేసుకోకుండా వూరుకున్నాం అయితే సోవియట్ ప్రభుత్వం మాత్రం జోక్యం చేసుకోవాలనే నిర్ణయించుకుంది అలా జోక్యం చేసుకోవడం తప్పు అని మేము భావించాం. మేము సంప్రదించిన కామన్వెల్త్ సభ్యులు కూడా ఇదే 'రంగా భావించారు".

# వార్తలు

## పామర్రు ప్రాంతంలో ప్రత్తిపంట

### ప్రపంచ ఆహార సంస్థ నిపుణుల పరిశీలన

విజయవాడ, ఫిబ్రవరి 1: ప్రపంచ ఆహార కార్యక్రమానికు సంబంధించిన ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థకు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఒక అధికార్ల బృందం నిన్న రాత్రి యిక్కడికి విచ్చేసి యీ ఉదయం కృష్ణా జిల్లా పర్యటనకు బయలుదేరారు. పామర్రులో వరి వార్లలో సి. 216 ఎస్ ప్రత్తిని నాటిన 700 ఎకరాల విస్తీర్ణం గల బ్లాకును పరిశీలించారు. అక్కడ జరుగుతున్న కృషిపట్ల తమ సంతోషాన్ని ప్రకటించి ప్రత్తి విత్తనాలు, మానె, కేకును పండించి పనులు దాదా సమకూర్చుటం పట్ల వారు ఎంతో ఆసక్తిని ప్రదర్శించారు.

కృష్ణాజిల్లా ఉత్పత్తిదారుల సహకార మార్కెటింగు సొసైటీ వారు వారికి ఒక విందు ఏర్పరిచారు. అందులో యీ ప్రాంతంలో వ్యవసాయ పరిశ్రమలు నెలకొల్పటానికి పుష్కలమైన ఉత్పత్తి యున్నదని నెలకొల్పటానికి పుష్కలమైన అవకాశాలు యిస్తవలసిందిగా అర్థించారు. ఈ ప్రాంతం అంతా ఆంధ్రప్రదేశ్‌లో ఒక పెద్ద ప్రత్తి ఉత్పత్తి కేంద్రంగా రూపొందగలదని, పశువులకు మంచి దాణా లభించగలదని ఆశాభావం ఆ వినతికలో వ్యక్తం చేశారు. విజయవాడ ప్రత్తి విస్తరణ అధికారి శ్రీ పి. సుబ్బారావు, సహకార సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీయుతులు జి. నాగభూషణం, కోటిరెడ్డి ఆ బృందానికి స్వాగతంయిచ్చి కృష్ణా జిల్లాలోయీరకం ప్రత్తి పంట అభివృద్ధిని వివరించారు.

## తైచుంగ్ నేటివ్ వంగడం ప్రాశస్త్యం

### డాక్టర్ చలం వివరణ

తాడేపల్లిగూడెం, జనవరి 31: మొన్న యిక్కడి ప్రభాత్ థియేటర్‌లో పశ్చిమగోదావరి జిల్లా టస్పేక్టిక్ వారి ఆధ్వర్యాన జరిగిన రైతుసభకు తాలూకాలోని పెక్కుగ్రామముల నుంచి, పెద్ద రైతులు పలువురు హాజరైనారు. శ్రీ చిలుకూరి నరసింహమూర్తి క్లబ్ ఆశయములను తెలియజేశారు

ప్రధానోపన్యాసకులు, అఖిల భారత వ్యవసాయ డివ్యూటీ కమిషనర్ శ్రీ జి. వి. చలం తమ ప్రసంగంలో అధికోత్పత్తికి తగిన తైచుంగ్‌నేటివ్—1 పరిత్తనములు ప్రాశస్త్యమును వివరించారు భారత ప్రభుత్వము, ప్రణాళికాసంఘము ఆమోదించిన యీ వంగడము నూటికి నూరుపాళ్లు లాభసాటి అయినదని, యిప్పుడు యీ విత్తనములు 13 లక్షల యకరములకు సరిపడునంతగా సమకూర్చి చేయబడినవని చెప్పారు. ఎరువులను, విత్తనాలను, బాండ్లు వ్రాయించుకుని రైతులకు భారతీయ ఆహారసంస్థ ద్వారా సమకూర్చి చేయడానికి యేర్పాట్లు జరిగినవని తెలిపారు.

నందికొట్కూరులోని జాతీయ విత్తనాల సంస్థ వ్యవసాయశాఖాధికారి శ్రీ శంకరరావు గారు మేలురకం జొన్న, మొక్కజొన్న పొగులను గూర్చి, ఆడ, మగ సంకరజాతి విత్తనములు ఉపయోగించుటవల్ల కలిగే అధికపంటల ప్రయోజనమును వివరించారు.

జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ రాఘవేంద్రరావు యెక్కువపంట దిగుబడికి అవసరమైన 5 సాధనములను తెలుపుతూ, శక్తి వంతమైన విత్తనముల ప్రాధాన్యతను తెలిపారు. ఇప్పుడు దాన్యపంటకు రైతులకు కావలసివున్న ఎరువులు, పంపకానికి తమ వద్ద సిద్ధంగా వున్నట్లు ప్రకటించారు

తమ జపాన్ వ్యవసాయ శిక్షణానుభవములను, శ్రీ తుమ్మలపల్లి మంగరాజు వివరించారు. శ్రీ వెంకంటి వెంకట్రామయ్య. శ్రీ గోరింట రామచంద్రరావు మొదలగు ప్రముఖ రైతులు తమ వ్యవసాయానుభవములను తెలిపారు.

శ్రీ టి కె ఆర్. శర్మ వందన సమర్పణతో సభ ముగిసింది.

## ఐ. పోలవరం

ఐ. పోలవరం అచ్చిబాబు మెమోరియల్ లైబ్రరీ గ్రామ పర్సన్ శ్రీ కొండి రామస్వామిగారి అధ్యక్షతన సమావేశమై రిపబ్లికు దినోత్సవాన్ని జరిపారు. శ్రీ ఆకొండి సత్యనారాయణశాస్త్రి, శ్రీ భూపతిరాజు, అచ్యుతరామ శ్రీ మల్లంపూడి కృష్ణమూర్తి, శ్రీ వింతరాజు, పాటి సూర్యనారాయణరాజు, శ్రీ ఆకొండి వ్యాసేశ్వరులు, శ్రీ అన్నవంతులు పిరేశ్వరరావు, శ్రీ ఆకొండి వెంకట్రావు, శ్రీ లక్కింపెట్టి రామచంద్రరావు ప్రసంగించారు. శ్రీ ఆకొండి సూర్యనారాయణశాస్త్రి వందనసమర్పణచేశారు.

## * * ఆకాశవాణి * *

[ తెలుగులో వార్తలు . ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7. ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1 30 సా॥ 8; రా॥ 9.]

శుక్రవారం; ఫిబ్రవరి 4

### హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ : 6 30 వందేమాతరం 6 45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 బృందగీతి 7.20 గాంధిమార్గము 7.45 భజన్ 8.15 సంకీర్తనం 8 30 వి. వరవ్వతి : వీణ 11.45 పాటశాలకు.

మ : 12 30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 2 01 చిత్రమీమ 2 20 నవ్వై గంధర్వ.

సా : 5 30 స్థానిక ప్రకటనలు 5 35 లలిత సంగీతం 5.50 పద్యపఠనం 6.15 ప్రాంతీయ వార్తలు 6 30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 దీక్ష 7.25 ముఖ్య ప్రకటనలు 7.30 జయభేరి 7 45 సంగీత కచేరి 9 30 సాహిత్యంధిని 10 00 భజన్ 10 35 జనగణమన.

### హైదరాబాద్ -బి

కడప : 265 5 మీ
విశాఖపట్నం 322 6 మీ
సా : 5 30 నుండి రా : 9.30 వరకు

(89.42 మీ)

ఉ : 6 30 ఎ వరె 8 00 ఎ వరె
మ : 11 45 ఎ వరె 12 30 ఎ వరె 2.10 వాద్యగోష్ఠి
సా : 5 30 ఎ వరె 7 15 ఎ వరె 9 30 ఎ వరె 10 00 వి. వరవ్వతి వీణ 10.35 జనగణమన.

### విజయవాడ

(357 1 మీ)

ఉ : 6.30 వందేమాతరం 6 45 భక్తి రంజని 6 55 సూక్తిముక్తావళి 7 20 గాంధిమార్గము 7 45 కవితలిస్ 8 30 హైదరాబాద్‌వలె

మ : 11.45 పాటశాలకు 12.05 రాష్ట్రగానం 12 30 కార్మికుల కార్యక్రమము 1 00 వనితావాణి.

సా : 5 30 స్థానిక ప్రకటనలు 5 35 లలిత సంగీతం 5.50 పద్యపఠనము 6 05 వాద్యబృందం 6 25 వస్తుతాంశం 6 30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7 15 దీక్ష 7.25 ముఖ్యప్రకటనలు 7 30 జయభేరి 7 45 డి పతువతి 9 30 సాహిత్యంధిని 10 00 వయొలిన్ 10.35 జనగణమన.

### మద్రాస్ -ఎ

(416 7 మీ)

ఉ : 6 00 వందేమాతరం 6 05 వి ఆర్. అలమేలు 6 45 టుడిస్ప్రిడల్‌గల్ 7 00 వయొలిన్ యుగళం 7 15 త. వా 7 30 గాంధి అంజలి 8.15 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం 9 30 రూపకం 9 45వయొలిన్ 10 30 మధురగీతం.

మ : 12.00 కార్మికుల కార్యక్రమము 12 30 పాటశాలకు 1 40 వాద్యగోష్ఠి 2 00 త. వా 2 10 పాటశాలకు.

సా : 5-30 ఆలమేలు 6 05 ప్రాంతీయ సెయిదిగల్ 6 20 గీతమంజరి 6 45 సెయిది విశకం 7 00 చిత్రగానం 7 15 త. వా 7 30 వ్యవసాయదారులకు 8 00 నాటిక 8 30 శ్రోతలకోరిన పాటలు 9.15 మధుర సాయంత్రం 10 30 చిత్రగానం 11 00 హిందూస్థానీ సంగీతం 12.00 జనగణమన.

### మద్రాస్ బి

(211 3 మీ)

ఉ : 6 00 ఎ వరె 7.15 సంగీత మంజరి 7.30 వాద్యరం

మ : 12 00 ఎ వరె 1 00 పాశ్చాత్య సంగీతం 2 00 హిందూస్థానీ సంగీతం2.30 చిత్రగానం 2.40 పాటశాలకు.

సా : 5 30 పాశ్చాత్య సంగీతం 6 05 ఎ వరె 6.20 వాణిజ్య వార్తలు 6 40 వీణ 7.15 గీతమాలిక 7 30 జయభేరి 7 45 గీతమాలిక 8 15 మధురగీతం 8 30 ఎవరె 9.30 పాశ్చాత్య సంగీతం 10 35 జనగణమన.

## భారత్‌లో మరింతగా అమెరికన్ ప్రైవేట్ పెట్టుబడి

### అమెరికన్ సంస్థలకు ఆదనపు హామీలు యిచ్చే పత్రాలపై ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2.

అమెరికాలోని ప్రయివేట్ సంస్థలు భవిష్యత్తులో భారతదేశంలో మరింతగా సొమ్మును పెట్టుబడి పెట్టనున్నాయి

భారత్‌లో పెట్టుబడి పెట్టే అమెరికా సంస్థలకు ఇప్పుడు అదనపు హామీలను యివ్వడం జరిగింది. ఇందుకు సంబంధించిన లేఖలను మార్పిడి చేసుకోవడం ద్వారా అదనపు హామీలను నిర్వర్తింపజేయడానికి భారత్, అమెరికా ప్రభుత్వాలు అంగీకరించాయి.

ఈ లేఖలపై భారత్ ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. భూతలింగం, అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ నేడు సంతకాలు చేశారు.

ప్రపంచమంతటా వర్తమాన దేశాలలో అమెరికా పెట్టుబడిని ప్రోత్సహించేందుకు అమెరికా ప్రభుత్వ పెట్టుబడులపై కార్యక్రమం ఉద్దేశించబడింది

భారతదేశంలో ప్రస్తుతం పని చేస్తున్న అమెరికన్ సంస్థలకు అమెరికా ప్రభుత్వ హామీల రక్షణ ఉంది అంటే వీటిని జాతీయం చేయడానికి వీలు లేదు. లాభాలను డాలర్లులోనికి మార్చడంద్వారా సొమ్మును స్వాధీనం చేసుకోవడానికి అవకాశం లేదు. ఇది కాక ఇప్పుడు అదనంగా మరికొన్ని హామీలు లభిస్తాయి. యుద్ధకాలంలో జరిగే కష్టనష్టాల నుంచి, దవర్తన్య చర్యలనుంచి ఈ సంస్థలకు రక్షణ లభిస్తుంది.

## హైద్రాబాద్‌లో బస్సు రిక్షా డీ

### ఇద్దరు వ్యక్తులకు తీవ్రంగా గాయాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 2 : ఉస్మాన్ గంజ్ ప్రాంతంలో నేటి ఉదయం, రోడ్డు రవాణా సంస్థకు చెందిన ఒకబస్సు, ఒకసైకిల్ రిక్షాను డీకొన్న కారణంగా, ఇద్దరు వ్యక్తులకు తీవ్రంగా గాయాలు తగిలాయి

చార్మినార్ నుంచి వస్తున్న ఆ బస్సు, రిక్షాను డీకొని, ఆ తర్వాత కాలిబాటపైకి దూకి, ఆ పక్కనే ఉన్న కిరాణాకొట్టును గుద్దుకొని ఆగిపోయింది. కొట్టు ముందు భాగం దెబ్బతిన్నది.

జంట నగరాలలో నేటి ఉదయం దారి కనిపించనంత దట్టంగా పొగమంచు వ్యాపించి ఉంది.

## మెదక్ జిల్లాలో పెనుగాలి భీభత్సం

### 27 గ్రామాల్లో పశువులకు పైర్లకు, విపరీతమైన నష్టం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 2· జనవరి 29వ తేదీన అకస్మాత్తుగా విజృంభించిన పెనుగాలి కారణంగా ,మెదక్ జిల్లా జోగిపేటతాలూకాలోని సుమారు 27 గ్రామాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

వీభత్సాన్ని గురించిన వార్త అందినవెంటనే రెవిన్యూమంత్రి శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి హుటాహుటిన అక్కడకు వెళ్లారు ఆయనతోపాటు కలెక్టరు శ్రీ లక్ష్మీకాంతరెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జగన్నాథరావు, తదితరులతో కలసి, ముస్సల్ పూర్, చౌదర్లపోతులగూడ, పెద్దాపూర్ గ్రామాలను మంత్రి సందర్శించారు.

చాలా ప్రాంతాలలో జొన్న, మిర్చి పంట దెబ్బతిన్నది. కొన్ని వందల గొర్రెలు గాలి తాకిడికి మరణించాయి పెక్కువెట్లు పెకలించివేయబడినాయి. అలా కూలిపోయిన చెట్లవల్ల రహదార్లకు అవరోధం కలిగింది

నష్టాన్ని అంచనావేసి సవివరమైన నివేదికను పంపవలసిందిగా కలెక్టర్‌ను కోరడం జరిగింది తగిన సహాయ చర్యలు తీసుకొనవలసిందిగా ఆదేశాలిచ్చినట్టు కూడా జరిగింది.

## నంబూద్రి పాద్ అరెస్టు: రాజశేఖరరెడ్డి ఖండన

హైదరాబాద్, ఫిబ్రవరి 2 అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ ఎమ్. ఎస్. నంబూద్రిపాద్‌ను అరెస్టు చేయడం కన్నింపు చర్యగా ఉందని భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్ మండలి కార్యదర్శి శ్రీ ఎన్ రాజశేఖరరెడ్డి నేడు పేర్కొన్నారు.

ఇ. ఎం. ఎస్ ను వెంటనే విడుదల చేయాలని, భారత రక్షణనిబంధనలను రద్దు చేయాలని, కేరళలో అణచివేతను నిలిపివేయాలని పోలీసుల చర్యపై న్యాయ దర్యాప్తు జరిపించాలని ఆయన కోరారు.

## సరైన రీతిగా చరిత్ర రచన

### చాగ్లా సలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: భారతదేశ చరిత్రను సరియైన రీతిలో ప్రవాసి భారతీయులకు అందజేయవలసిన అవసరం ఎంతైనా వుందనీ దానికై కేంద్రం పూనుకుంటుందనీ కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా అన్నారు

భారతదేశాన్ని చిరకాలం బ్రిటిష్‌వారు పరిపాలించినందున ఇంతవరకు దేశచరిత్ర పరియైన పద్ధతిలో రచింపబడలేదనీ, బ్రిటిష్ వారు భారతీయ సంస్కృతికి తగు ప్రాముఖ్యత ఇవ్వలేదనే తాము అభిప్రాయపడుచున్నామనీ, శ్రీ చాగ్లా అన్నారు.

"పూర్వపు వేదుకలు" అనే పొమ్మల ప్రదర్శనకు శ్రీ చాగ్లా ప్రారంభోత్సవం చేస్తూ పూర్వీకులనుండి సంప్రాప్తించిన సాంప్రదాయాలు తెలియజేస్తే చరిత్ర గ్రంథాలు కేంద్రం తయారుచేయగలదని అన్నారు.

ఈ పొమ్మల ప్రాముఖ్యతను ప్రదర్శనలను శ్రీ చాగ్లా అభివర్ణిస్తూ అనేక పుస్తకాలు చదివినదానికంటే ఇటువంటి ప్రదర్శనలవల్ల మన సంస్కృతి వ్యాప్తియాలకు హత్తుకునిపోగలదని అన్నారు.

60 విభాగాలుగా అమర్చిన ఈ ప్రదర్శన ఇటీవలి తాష్కెంట్ సమావేశంనకుగల ప్రధానాంశాలన్నింటిని చిత్రిస్తున్నది ఈ ప్రదర్శనను దేశం నలుమూలలకు గానే పోవటమేగాక, విదేశాలకుకూడ గొనిపోవాలనీ, దానివలన విదేశీయులకుకూడా భారత సంస్కృతి ఎట్టిదో తెలుస్తుందని కేంద్ర విద్యామంత్రి అన్నారు.

ఇట్టి ప్రదర్శనను ఏర్పాటుచేసిన బ్లిట్జ్ అర్బన్ కైజింగ్ పాటమ్‌ను శ్రీ చాగ్లా అభినందించారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ ఎస్ సి చటర్జీ ప్రసంగిస్తూ దేశ చరిత్రను తెలియజెప్పే జాతీయ ప్రదర్శనను కేంద్ర విద్యాశాఖ ఏర్పాటు చేయాలని అన్నారు. తాష్కెంట్ ప్రకటన గురించి శ్రీ చటర్జీ ప్రస్తావించి ఈ ప్రకటనను అమలు జరిపితే శాంతి క్షేమం ప్రారంభమైనట్లే భావించవచ్చునని, భారత పాకిస్తాన్ దేశాలేగాక, ఆసియా శాంతికే ఈ ప్రకటన నాంది అని అన్నారు.

## బీహార్ బడ్జెట్‌లో రు 15.76 కోట్ల లోటు

పాట్నా, ఫిబ్రవరి 2: 15.76 కోట్ల రూపాయల లోటుతో, 1966—67 సంవత్సరపు బీహార్ బడ్జెట్‌ను, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె బి. సహాయ్ నేడు శాసన సభలో ప్రవేశపెట్టారు. శ్రీ సహాయ్ ఆర్థిక శాఖను కూడా నిర్వహిస్తున్నారు.

రాష్ట్ర శాసన పరిషత్తులో శ్రీ అంబికా శరణ్‌సింగ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

మోటారు వాహనాలమీద పన్నులను పెంచటం బరీప్ పంటలకు నీటితీరువా రేట్లను ఎకరానికి వదకొండు రూపాయలు నుంచి పదహారు రూపాయలకు పెంచటం ద్వారాను, అంతర్రాష్ట్ర అమ్మకపు పన్నులు రెండునుంచి మూడు శాతంకు పెంచాలని కోరటంద్వారాను, ఆదాయాలను యినుమడింప చేయటానికి కొత్త మార్గాలను అన్వేషించటం ద్వారాను, ఖర్చు తగ్గించటంద్వారాను బడ్జెట్ లోటును పూడ్చాలని ఉద్దేశిస్తున్నామని శ్రీ సహాయ్ చెప్పారు.

## 6వ తేదీన సహాయ్ ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: కేరళ గవర్నర్‌గా శ్రీ భగవాన్ సహాయ్ ఫిబ్రవరి ఆరవతేదీన పదవీ స్వీకారం చేస్తారు.

## ఫిబ్రవరి 6న కామరాజ్ ఢిల్లీ పయనం

మద్రాసు, ఫిబ్రవరి 2. కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె కామరాజ్ ఫిబ్రవరి ఆరువతేదీ ఢిల్లీ వెడతారు.

## వార్తలు

### ఏజెంట్లు కావలెను

షర్టింగులకు టూప్‌నకు ఏజెంట్లు కావలెను పెట్టుబడిలక్కర్లేదు. వాసినవారికి శాంపిళ్లు ఉచితంగా పంపెదము. Subhash Textile Mills, Shivaja Road, Ludhiana

### మెడికల్

"మెడికల్ లేబొరేటరీ గైడ్" వివిధ రోగ నిర్ణయ పరీక్షలు—రక్తము, కళ్లె, మలమూత్రములనెట్లు లేబొరేటరికి పంపవలెను. పరీక్షా ఫలితములనెట్లు అర్థము చేసుకొనవలెను. అను పెక్కు వివరములుకలిగి, డా. టి.వి.ఎస్ చలపతిరావు ఎం.ఎల్.సి. గారి తొలి పలుకులతో తెలుపబడిన తెలుగు వైద్య గ్రంథము. వెల : రు 2—85పం.ఖ.చేయుండి,పోస్టేజిఉచితము The Sanford Clinical Laboratory, Vijayawada-1 (A. P.)

### విశాఖపట్నం జిల్లా పరిషత్తు

#### టెండరు నోటీసు

విశాఖపట్నం జిల్లా పరిషత్తు యాజమాన్యములో పాఠకండరీ పాటశాలలకు పర్నీచరు సప్లయి చేయుటకుగాను, విశాఖపట్నం జిల్లా పరిషత్తు ఆఫీసులో సీల్డు టెండర్లు తే 21—2—66ది పాయంత్రం 4—00 గంటలవరకు తీసుకొనబడును. టెండరు ఫారములు, తదితర వివరములు, టెండరు షెడ్యూలు రు. 2—00 లు విశాఖ జిల్లాపరిషత్తు శక్రటరిగారికి వగదురూపముగానీ మనియార్డరు ద్వారాగాని, విశాఖపట్నం జిల్లాలో ఏ సబ్ ట్రెజరీలో అయిన జిల్లా పరిషత్తు జనరల్ విధికి చలానాద్వారా కట్టిగాని, లేక పోస్టలు ఆర్డరుద్వారాగాని పంపి ఆఫీసు పనివేళలలో తే 20—2—66 ది వరకు పొందవచ్చును.

జిల్లాపరిషత్తు, విశాఖపట్నం. } (సం) ఆర్. రామమూర్తి, శక్రటరీ ఇన్‌చార్జి.

### అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము, విజయవాడ.

#### టెండరు నోటీసు

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు (స్టేడియం (గ్రౌండ్స్) చుట్టూను తాటిఆకుల ఎన్‌క్లోజర్సు పరిపరచేసి ఎరక్టు చేయుటకుగాను సీలువేసిన టెండర్లు సెక్రటరీ, విజయవాడ మునిసిపాలిటీవారిచే 7—2—1966 తేది మధ్యాహ్నం 3—00 గంటలలోగా చేరునట్లు కోరబడుచున్నవి. టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3—30 గంటలకు విజయవాడ మునిసిపాలిటి సెక్రటరీ వారిచే తెరువబడి తగునిర్ణయము తీసుకొనబడును. టెండర్లతోపాటు రు. 100—/లు ధరావతుగా జతపర్చవలెను. చెక్కులు అంగీకరించబడవు

పని పేరు: విజయవాడ పెద్దపురి ఆఫీసుకు ఎదురుగాగల స్టేడియం గ్రౌండ్స్‌చుట్టూ ఎన్‌క్లోజర్లుకుగాను తాటిఆకులు, వెదుర్లు, బాబూస్ పరిపరచేసి ఎరక్టు చేయుట మరియు స్టాల్స్ ఏర్పాటు చేయుట.

ఎస్టిమేటు వివరములు విజయవాడ మునిసిపల్ సెక్రటరీవారి కార్యాలయమునుండి పొందవచ్చును.

బి రవీంద్రనాథ్
సెక్రటరి.
అఖిలభారతపారిశ్రామికప్రదర్శనం,విజయవాడ
(సెక్రటరీ—విజయవాడ మునిసిపాలిటి)

### దటములోని యుబడీం ప్రకటన

అమలాపురం మునిసిపల్ కౌన్సిలు యొక్క తీర్మానము నెం—1—1966 తేదీగల నెం 336లో ది. 28—1—1966 తేది నెం 337 రు మరియు నెం 338 రు తీర్మానముల ననుసరించి 1965 సం.రం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టముక్రింద ఈ దిగువ పూపబడిన పన్నులు ది. 1—4—1966 తేదినుండి అమలాపురం మునిసిపాలిటీలో విధింపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది. ఈ ప్రకటన తేది లగాయితు 30 రోజులలో సదరు విధింపబడనున్న పన్నులపై అక్షేపణలు ఏమైన వున్నయెడల మునిసిపల్ సెక్రటరీగారికి దాఖలు చేయవలయును. సకాలములో రాని అక్షేపణలు పరిశీలింపబడును. ఈ సందర్భమున యిదివరలో ది 12—7—1948 మరియు 1—4—1950 తేదీలుగల నోటిఫికేషనులలో విధింపబడి ప్రస్తుతము అమలులోనున్న వృత్తిపన్నులు మరియు జంతు వాహనములపై విధింపబడిన పన్నులు ది.31—3—1966తో రద్దుకాబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది. యిందు ముఖ్యముగా గమనించవలసిన దేమన యిదివరలో విధింపబడిన పన్నులు అర్థసంవత్సరమునకు వర్తించుచున్నవి మాత్రమే కాగా ది. 1—4—1966 తేదినుండి విధింపబడనున్న పన్నులు సంవత్సరమునకు వర్తించును.

ఎ వృత్తిపన్నులు— 1965 సం.రం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము యొక్క సెక్షను 96 మరియు షెడ్యూలు ii లోని 17 (2) రూలు ననుసరించి వ్యక్తులపైన మరియు కంపెనీలపైన సంవత్సరాదాయముపైన విధింపబడుతున్న పన్ను

| తరగతి | సంవత్సరాదాయము | | సంవత్సరపుపన్ను |
|---|---|---|---|
| i | రూ. 30,000 మించిన | | రూ. 250/— |
| ii | రూ. 26,000 మించి | రూ. 30,000 లకు మించని | రూ. 220/— |
| iii | రూ. 24,000 మించి | రూ. 26,000 లకు మించని | రూ. 200/— |
| iv | రూ. 22,000 మించి | రూ. 24,000 లకు మించని | రూ. 170/— |
| v | రూ. 20,000 మించి | రూ. 22,000 లకు మించని | రూ. 160/— |
| vi | రూ. 18,000 మించి | రూ. 20,000 లకు మించని | రూ. 150/— |
| vii | రూ. 16,000 మించి | రూ. 18,000 లకు మించని | రూ. 140/— |
| viii | రూ. 14,000 మించి | రూ. 16,000 లకు మించని | రూ. 130/— |
| ix | రూ. 12,000 మించి | రూ. 14,000 లకు మించని | రూ. 100/— |
| x | రూ. 9,600 మించి | రూ. 12,000 లకు మించని | రూ. 70/— |
| xi | రూ. 7,200 మించి | రూ. 9,600 లకు మించని | రూ. 50/— |
| xii. | రూ. 6,000 మించి | రూ. 7,200 లకు మించని | రూ. 30/— |
| xiii | రూ. 3,600 మించి | రూ. 6,000 లకు మించని | రూ. 16/— |
| xiv | రూ. 2,400 మించి | రూ. 3,600 లకు మించని | రూ. 8/— |
| xv | రూ. 1,200 మించి | రూ. 2,400 లకు మించని | రూ. 4/— |

బి జంతువాహనములపన్నులు.— 1965 సం.రం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టముయొక్క సెక్షను 103 మరియు 113 ల ననుసరించి అమలాపురము సివిల్ సరిహద్దులలో ఉపయోగించు, ఉండుకొను జంతువులకు, వాహనములు మరియు బండ్లకు విధింపబడనున్న పన్నులు

| వాహనము లేక జంతువు వివరము | పంపత్సరపుపన్ను |
|---|---|
| 1. స్ప్రింగులతోగాని, స్ప్రింగులలాగ ఉపయోగపడే యితర ఉపకరణములతో నిర్మింపబడి ఒకటిగాని లేక అంతకు మించిగాని జంతువులచే లాగబడు నాల్గుచక్రముల వాహనము ఒకటికి. | రూ. 20—00 |
| 2. స్ప్రింగులతోగాని, స్ప్రింగులలాగ ఉపయోగపడే యితర ఉపకరణములతో నిర్మింపబడి ఒకటిగాని లేక అంతకు మించిగాని జంతువులచే లాగబడు రెండుచక్రముల వాహనము ఒకటికి. | రూ. 10—00 |
| 3. ప్రతి సైకిలుకిక్వా ఒకటికి. | రూ. 10—00 |
| 4. ప్రతి టైనికిల్ లేక ట్రైసికిల్ ఒకటికి | రూ. 4—00 |
| 5. పిల్లల పెరాంబ్యులేటరు లేక గోకార్టు కానటువంటి స్ప్రింగులతోగాని, స్ప్రింగులలాగ ఉపయోగపడే యితర ఉపకరణములుగల ఇతర వాహనము ఒకటికి. | రూ. 6—00 |
| 6. ప్రతి ఏనుగు ఒకటికి. | రూ. 24—00 |
| 7. ప్రతి ఒంటె ఒకటికి. | రూ. 12—00 |
| 8. ప్రతి గాడిద ఒకటికి. | రూ. 1—00 |
| 9. ప్రతి పంది ఒకటికి. | రూ. 1—00 |
| 10. ప్రతి మేక ఒకటికి. | రూ. 1—00 |
| 11. ప్రతి కుక్క ఒకటికి. | రూ. 1—00 |
| 12. ప్రతి బండి ఒకటికి. | రూ. 6—00 |

మునిసిపల్ ఆఫీసు, అమలాపురం తి. 29—1—66. } (సం) ఎ సుందర్ రాజన్, సెక్రటరీ, అమలాపురం మునిసిపాలిటి

# రాజ్యసభ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

## ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలకు ఎ.ఐ.సి.సి ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : మార్చిలో రాజ్యసభకు జరిగే ఎన్నికలో పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను తమ సిఫార్సులతోపాటు ఫిబ్రవరి 20వ తేదీలోగా పంపవలసిందని అఖిలభారత కాంగ్రెసు సంఘం ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలను కోరింది

రెండు సంవత్సరాలకాలం పరిమితి పూర్తయిన 78 మంది సభ్యులు ఏప్రిల్ రెండవ తేదీన పదవీవిరమణ చేస్తారు. వీరిలో 74 మందిని ఎన్నుకోవలసి ఉన్నది. పలుగురిని నామినేట్ చేస్తారు. వీరుగాక మరో ముగ్గురో నలుగురో రాజీనామా చేసినందున ఆ ఖాళీ అనుకూడ భర్తీచేయవలసి ఉన్నది.

ఎన్నికల సంఘం తయారుచేసిన కార్యక్రమం ప్రకారము మార్చి పదకొండవ తేదీన నామినేషన్లు దాఖలు చేసుకోవలసి ఉన్నది. మార్చి 26వ తేదీన పోటీంగు జరుగుతుంది

ఖాళీగా పదవీవిరమణ చేస్తున్న 62 మంది రాజ్యసభ కాంగ్రెసు సభ్యులలో 52 మంది కాంగ్రెసు సభ్యులు ఎన్నికకావలసి ఉన్నదని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ మీనన్ అన్నారు.

పిరుకాళ, గుజరాత్ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌లలోగల అదనపు పోట్లవలన మరికొన్ని సీట్లుకూడ లభించగలవని తాము ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు.

కాంగ్రెసు కార్యదర్శి చెప్పినదాని ప్రకారం వివిధ రాష్ట్రాల్లోనుంచి సంఖ్యలో కాంగ్రెసు సభ్యులు ఎన్నికకాగలరని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్—5, అస్సాం—3, బీహారు. 5, గుజరాత్—3, మధ్యప్రదేశ్—3, మదరాసు—4, మహారాష్ట్ర—6, మైసూరు—3, పంజాబ్—3, రాజస్థాన్—2, ఉత్తరప్రదేశ్—7, పశ్చిమ బెంగాల్—3, ఢిల్లీ—1, మణిపూర్—1.

కాంగ్రెసు సభ్యులను ఎన్నికచేసేందుకు ఫిబ్రవరి 20వతేదీ తర్వాత కేంద్ర పార్లమెంటు బోర్డు సమావేశం జరుపుతుంది.

## విజయవాడలో శ్రేణి వృత్తికిలైసెన్సు ఫీజు

### పురపాలక సంఘ నిర్ణయం : అసమ్మతిగా 12 మంది సభ్యుల నిష్క్రమణ

విజయవాడ, ఫిబ్రవరి 1 ది 25 1 66న విజయవాడ పురపాలక సంఘ కార్యనిర్వాహక వర్గం జరిపిన కార్యకలాపాన్ని సభ్యులకు సమాచారంగా తెలుపుటకు తదిని రికార్డు చేయుటం అనే విషయం చూరోజు సాయంత్రం 4 గం. లకు జరిగిన పురపాలక సంఘ అవసర సమావేశంలో చర్చకు వచ్చినప్పుడు మరీర్తమైన వాదాలు, వాగ్వివాదాలు జరిగినందుకు 12 మంది ప్రతిపక్ష సభ్యులు తమ అసమ్మతిని ప్రకటించి సభ నుండి నిష్క్రమించారు. ఆ అంశం నిర్ణయించి ఒకే తడవరి అంశం చర్చకు వచ్చినప్పుడు పర్లీ హాజరైనారు

జనవరి 25వ తేదీన పురపాలక సంఘ కార్యవర్గము క్షవురశాలలోనూపాదిలిచేసేటట్టు కొని బజారులోను యింటింటికి పోయి క్షవుర వృత్తి చేసే వాయా బ్రాహ్మణుల కైసెన్సును చెల్లించాలని నిర్ణయించారు. అటువంటి విషయాన్ని కౌన్సిల్ నిర్ణయించాలి కాని కార్యవర్గం తీర్మానం చేయటానికిగాని, నిర్ణయం తీసుకునే అధికారం కార్యవర్గానికి కౌన్సిలు యివ్వటంగాని చట్ట నిబంధనలకు వ్యతిరేకం అని శ్రీ పి వి రావు పయ్య ఒక అభ్యంతరం లేవతీశారు. దాని మీద నోట్సు "కార్యవర్గం ఆమోదించిన కార్యకలాపాన్ని యివుడు కౌన్సిలు ఫ్రమోదిస్తున్నది కాబట్టి చట్ట నిబంధనలను వుల్లంఘించటమనే ప్రశ్నలేదు" అని తమ నిర్ణయాన్ని ప్రకటించారు.

అంతట శ్రీ బసవా అప్పలస్వామి "25వ తేదీన కార్యవర్గం నిర్ణయించిన అంశాలు. ఈ పద్ధతిపాటు ఆమోదిస్తున్నారు" అని ఒక తీర్మానం ప్రతిపాదించారు. శ్రీ జకవాలు సుబ్బరామయ్య బలపరిచారు

ఈ తీర్మానానికి సవరణగా డా బండ్రాం దక్షిణామూర్తి ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ చట్టం 4వ సెక్షన్‌లో ఇంటింటికి పోయి వృత్తి చేసుకునేవారి మీద కైసెన్సు విధించే అవకాశంలేదు కాబట్టి, ఆ తీర్మానంలో మండి వారిని మినహాయించవలసిందిగా కోరుతూ ఒక సవరణ ప్రతిపాదించారు. శ్రీ పి వి రామయ్య బలపరిచారు.

1965—66లో అనుసరించిన పద్ధతే 1966—67లో కూడ అమలు జరపాలని శ్రీ శృంగవరపు జగ్గారావు మరొక సవరణ ప్రతిపాదించారు. శ్రీ ఎస్ అప్పారావు బలపరిచారు. వోటుకు పెట్టగా సవరణలు వీగిపోయి, అసలు తీర్మానం నెగ్గటంతో తీర్మానానికి వ్యతిరేకంగాను సవరణలకు అనుకూలంగాను వోటు చేసిన 12 మంది ప్రతిపక్ష సభ్యులు తమ అసమ్మతిని ప్రకటించి సభ నుండి నిష్క్రమించారు

## న్యాయమూర్తి సత్యనారాయణరాజుకు పక్షపాతం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: మెదడులో రక్తం గడ్డకట్టుకునివలన వ్యాధిగ్రస్తుడై నిన్న వెల్లింగ్టన్ ఆస్పత్రిలో చేరిన ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణ రాజు పరిస్థితి నేడు కొంత మెరుగుగా ఉన్నదని, ఆయనకు చికిత్సచేస్తున్న డా. ఆర్. కరోలి తెల్పారు.

## మార్చి 31 కి విద్యా సంఘం నివేదిక సమర్పణ

### అధికార ప్రతినిధి వెల్లడి

త్రివేంద్రం, ఫిబ్రవరి 2 : కేంద్ర ప్రభుత్వం నియమించిన విద్యా సంఘం, అనుకున్న ప్రకారం, మార్చి 31వ తేదీవాటికి నివేదిక సమర్పించ గలదని, సంఘం ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

అస్సాం మినహా మిగతా అన్ని రాష్ట్రాలనూ సంఘం ఈ వరకే పర్యటించినదని ఆయన అన్నారు.

దేశం మొత్తం మీద అనుసరించదగిన విద్యా పద్ధతిని గురించి, అన్ని స్థాయిలలోనూ అంశాలలోనూ విద్యాభివృద్ధికి సంబంధించిన ప్రధాన మార్గాలు, విధానాలను గురించి, ప్రభుత్వానికి తగు సలహాల నిచ్చేందుకు నియమించబడిన ఈ సంఘం మూడులోజుల సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది. సంఘంలోని 18 మంది సభ్యులలోనూ పదిమంది నేడిక్కడకు వచ్చారు. సంఘం అధ్యక్షులు డాక్టర్ డి ఎస్ కోఠారి నేడు యిక్కడకు వస్తారు

కళాశాల ప్రధానాచార్యులతోను, ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులతోనూ, తదితర వర్గాలతోనూ సంఘం చర్చలు జరుపుతుంది

కేరళ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు, కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ వసంతపిళ్లి గోవిందమీనన్‌ను సంఘం రేపు కలుసుకుంటుంది.

## ముఖ్యమంత్రుల చర్చలు

(1 వ పేజీ తరువాయి)

చడం, మరింతగా చిమిటయదారుల సహకార సంఘాలఏర్పాటు, పంటి శాశ్వత చర్యలు అమరేలా వారు కేంద్ర ఆర్థికమంత్రికి తెలియజేశారు. నేడు దేశంలో విషవలయం నెలకొనిఉన్నదని— అంటే కరవుభత్యాన్ని మంజూరు చేయడం, ధరలు పెరగడం మరింత కరవుభత్యాన్ని కోరడం అని, దానికి స్వస్తి చెప్పాలని వారు కోరారు

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం ఈ సమావేశంలో మాట్లాడుతూ, తృతీయప్రణాళిక కాలంలో తమ రాష్ట్రంలో అదనంగా సమకూర్చిన 50 కోట్ల రూపాయలలో సగం మొత్తం ఉద్యోగుల జీతాల పెంపుకు ఖర్చయినదన్నారు .

నేటి చర్చలకు దేశీయాంగశాఖమంత్రి శ్రీ జి ఎల్. నందా, ప్రణాళికాశాఖమంత్రి శ్రీ అశోకమెహతా కూడా హాజరైనారు. కేంద్రం వనరులు కూడా పరిమితంగానే ఉన్నాయని ఆర్థికమంత్రి శ్రీ చౌధురిఅన్నారు

## కరవుభత్యం పెంపుపై మరిరెండు రోజులలో ప్రకటన

100 లక్షల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరవు భత్యాన్ని పెంచే విషయమై మొదట అనుకున్నట్లుగా నేడు అధికారప్రకటన జరుగలేదు

మరి రెండుమూడు రోజులలో ప్రభుత్వం ఒక ప్రకటన చేయవచ్చునని విశ్వసనీయంగా తెలియవచ్చింది



20 మంది సభ్యులు గల జపాన్ ఆర్థిక వ్యవహారాల ప్రతినిధివర్గం [illegible] ఆర్థికమంత్రి శ్రీ టిటిన్ చౌధరిని

## రాయప్రోలువారి 'మిశ్రమంజరికి' సాహిత్య అకాడెమీ బహుమతి

### ఫిబ్రవరి 20 వ తేదీన ప్రత్యేకోత్సవం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : వివిధ భారతీయ భాషలలో వెలువడిన ఉత్తమ రచనలకు ఏటా సాహిత్య అకాడెమీ ఇస్తున్న బహుమతులలో, 1965 సంవత్సరానికి తెలుగు నుంచి శ్రీ రాయప్రోలు సుబ్బారావు వ్రాసిన మిశ్ర మంజరి అనే పద్యకావ్యం ఎన్నికైంది

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షతన నేడు ఇక్కడ అకాడమీ కార్యనిర్వాహక వర్గం సమావేశమై ఆయా భాషలలో సాహిత్యంపై అకాడెమీ సలహాదారుల సిఫార్సుల ననుసరించి ఈ ఎన్నిక జరిపింది

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్ ప్రధాని ఇందిర, విద్యామంత్రి శ్రీ చాగ్లా, కార్యనిర్వాహకవర్గం సమావేశానికి హాజరైనారు

బహుమతి వివరాలు చెక్కివున్న తామ్రఫలకము ఉన్న ఒక పాత్రకు, 5000 రూపాయలకు చెక్కును (గ్రంథకర్తకు బహుమతిగా యిస్తారు ఈ బహుమతిని రచయితకు గాని, రచయిత వారసునికిగాని, ఫిబ్రవరి 20వ తేదీన ఇక్కడ జరగనున్న ప్రత్యేకోత్సవంలో రాష్ట్రపతి అందజేస్తారు.

మిగతా భాషలలో బహుమతుల వివరాలు

బెంగాలీ : బిష్ణుడే వ్రాసిన స్మృతిసత్తభిష్యత్ (పద్య కావ్యం), ఇంగ్లీషు : కీత్ వెరియర్ ఎల్విన్ ఆత్మకథ ది ట్రైబియల్; వర్ల్డ్ ఆఫ్ వెరియర్ ఎల్విన్, గుజరాతి కాకా కలేల్కర్ వ్రాసిన జీవన్ వ్యవస్థ (వ్యాసాలు), హిందీ : డాక్టర్ నాగేంద్రవ్రాసిన రససిద్ధాంత (అలంకారశాస్త్ర వివర్శ సమూ), కన్నడం : శ్రీ ఎస్ వి. రంగన్న రచించిన రంగ చిన్నవ (వేదాంత భవనాలు), మలయాళం : శ్రీమతి ఎన్. బాలమణి అమ్మా రచించిన ముత్తుస్వామి అనే పద్యకావ్యం, మరాఠీ. శ్రీ పి ఎల్ దేశ్‌పాండే వ్రాసిన వ్యక్తి ఆని వల్లి (స్కెచెస్), ఒరియా : వైకుంఠనాథ్ ఎట్నాయక్ వ్రాసిన ఉత్తరరాయణ (పద్యకావ్యం), పంజాబీ : కర్తార్‌సింగ్ దుగ్గల్ వ్రాసిన ఇక్కిన్ చిటో చన్నాడి (కథానికలు), తమిళం : శ్రీ పి శ్రీఆచార్య వ్రాసిన శ్రీరామానుజార్ (జీవితకథ), ఉర్దూ : శ్రీ రాజేంద్ర సింగ్ బేడీ వ్రాసిన నవలిక ఏకు చదర్‌మైలీ

శ్రీ రాజాకు ఎక్షపాతంవచ్చి ఇంకా మాట్లాడలేకుండా ఉన్నారు ఆయన కనీసం రెండు వారాలపాటు చికిత్స పొందవలసి ఉంటుందనికూడా డాక్టరు అన్నారు.

## పైదరాబాదులో టూరిస్టు హోటల్

### 10ఎకరాలభూమి కేటాయింపుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 2: టూరిస్టు హోటల్‌ను నిర్మించడంకోసం హుస్సేన్ సాగర్ ప్రక్కన లిగంపేటవైపున 10 ఎకరాల భూమిని కేటాయించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. భారత టూరిస్టుహోటళ్ళ సంస్థవారు ఈ హోటల్ నిర్మిస్తారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఖరారు చేసుకొనే నిమిత్తం సంస్థ అధికారుల బృందం ఈ నెల 14 వ తేదీన రాజధానికి వస్తుంది.

## కేరళలో రైల్వేస్టేషన్ దోపిడి

(1 వ పేజీ తరువాయి)

లోకి రావడానికి ప్రయత్నించగా సంపాదకులు అనుమతించలేదని - పత్రిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

హెడ్‌పోస్టాఫీసు, బస్సుస్టాండువద్ద గుంపులుగా చేరిన విద్యార్థులపై మరిమూడుసార్లు పోలీసులు లాఠీలు ఉపయోగించారు.

ఎట్టుమానూర్ పట్టణంలో కూడా అర్టీ సీ బస్సుపై ప్రజలు రాళ్లురువ్విసట్లు రవాణా అధికారులు చెప్పారు. ఈ సందర్భంలో పోలీసులు ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు పోలీసులు కేసు నమోదు చేశారు

### త్రిచూర్‌లో ప్రదర్శనలు

త్రిచూర్‌లో సి ఎం. ఎస్ హైస్కూల్ వద్ద గుమిగూడి ఒక బస్సుపై రాళ్లు విసిరిన విద్యార్థులను పోలీసులు తరిమివేశారు. ఒక ప్రయాణికుడు గాయపడ్డాడు ఇక్కడి కేరళవర్మ కళాశాలను 4 రోజులు మూసివేస్తూ, అధికారులు ప్రకటన చేశారు బస్సు రాకపోకలను రద్దుచేసినట్లు జిల్లా రవాణా అధికారులు చెప్పారు

త్రిచూర్ రైల్వేస్టేషన్‌కు ఉత్తరావున్న ఒక సిగ్నల్‌ను విద్యార్థులు పాడుచేశారు రైలు మార్గంపై కర్రదూలాలుపెట్టి రైళ్ల రాకపోకలకు అవరోధం కలిగించారు. రైల్వేసిబ్బంది ఆపరోధాన్ని తొలగించారు. పోలీసులు అక్కడకు రాగానే విద్యార్థులు పారిపోయారు.

కేంద్ర ఆహారమంత్రి శ్రీ పి సుబ్రహ్మణ్యం డిప్టిటోమ్మను విద్యార్థులు ఊరేగించారు

పోలీసులు వచ్చి విద్యార్థులను తరిమివేశారు

నేడు పరకాల రైల్వేస్టేషన్‌పై దాడి చేసిన విద్యార్థులు బుకింగ్ ఆఫీసులోని గోడకు టికెట్లు పెట్టుకుపోయారు పరకాలోవున్న పోలీసులు ఎదో అనేవోటకు వచ్చిన సమయంలో విద్యార్థులు ఈ రైల్వేస్టేషన్‌పై దాడిచేశారు ముగ్గురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు

అలెప్పీలో పండుమంది విద్యార్థులు అమ్మకం వస్త్రశాలకువెళ్లి ఆ దుకాణం తాళాలుబద్దలుచేసి నిప్పుపెట్టినట్లు త్రివేంద్రంకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఇంతకుముందే 1000 మంది విద్యార్థులు పట్టణంలో తిరిగి వివిధ ప్రభుత్వ కార్యాలయాలవద్ద పికెటింగ్ జరిపారు

కాలికట్‌లోని కళాశాల విద్యార్థులు ఒక ప్రైవేట్ బస్సు టైర్లు కోసివేసి పాడు చేశారు

అలెప్పీజిల్లాలో విద్యాసంస్థలను 3 రోజులపాటు మూసివేయవలసిందిగా కలెక్టర్ ఉత్తర్వు చేశారు

### రాష్ట్ర వ్యాప్తంగా పికెటింగ్

త్రివేంద్రం, ఫిబ్రవరి 2 శ్రీ ఎ కె గోపాలన్ జరుపుతున్న నిరాహారదీక్షపట్ల సానుభూతి సూచకంగా కేరళ రాష్ట్రమంతటా ప్రభుత్వ కార్యాలయాలవద్ద పికెటింగ్ జరుపవలసిందిగా అతివాద కమ్యూనిస్టుపార్టీ నేడు విజ్ఞప్తి చేసింది.

ఎర్నాకులంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు "అకలితోవున్న కార్మికులు" అనే బ్యాడ్జీలు ధరించి నేడు కార్యాలయాలకు హాజరయ్యారు

### ప్రేమ్‌భాసిన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 కేరళ ప్రజల బాధలపట్ల కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ఉదాసీన వైఖరికి తమపార్టీ తీవ్రఆందోళన చెందుతున్నదని ప్రజాసోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్‌భాసిన్ నేడొక ప్రకటనలో పేర్కొన్నారు

తిరువేంద్రం నగరంలోని పాలగు కళాశాలను ఈ వారాంతరంవరకు మూసివేశారు.

కాలికట్ సమీపంలోని కల్లాయివద్ద తెండు ప్రభుత్వ బస్సులపై విద్యార్థులు రాళ్ళు రువ్వారు కార్లు అద్దాలు బద్దలైనాయి పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి వచ్చి ప్రదర్శకులను తరిమివేశారు

ఆలెప్పీలో జీవుకారును తగులబెట్టి ప్రదర్శకులపై పోలీసులు లాఠీచార్జి చేశారు ఒక్కొక్క ఒట్టులో 25 మంది విద్యార్థులు గల రెండు జట్టు నగరంలోని రెండు ప్రభుత్వ కార్యాలయాలముందు పికెటింగ్ జరిపారు. పికెటర్లను వెల్లా వెమరు చేయడానికి వచ్చిన పోలీసులపై ప్రదర్శకులు రాళ్ళు రువ్వారని తెలుస్తోంది ఈ సంఘర్షణలో స్థానులు 20 మందిని నిర్బంధంలోనికి తీసుకున్నారు

క్విలన్ ఎర్నాకులం సెక్షన్‌లో కల్లడ సమీప రైలు మార్గాన్ని ప్రదర్శకులు ధ్వంసంచేయడంతో ఎర్నాకులం— క్విలన్ పాసెంజర్ రైలును కరునగపల్లివద్ద నిలిపివేశారు. ఘర్షణలు జరిగిన తర్వాత రెండు గంటల అనంతరం రైళ్ళు మామూలుగా నడిచాయి

క్విలన్ దగ్గరవున్న పరవూరు రైల్వేస్టేషన్ సమీపంలో ఒక బెటిసిన స్థంబాన్ని ప్రదర్శకులు పీకివేశారు సర్కిల్ తిగలను ధ్వంసంచేశారు. పికెట్లు కప్పంచడం లేదని అంటున్నారు ఈ సందర్భంలో ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు.

### ఎం. ఎన్. గోవిందన్‌నాయర్ నిరాహారదీక్ష

రాష్ట్రంలో ఆహార ఆందోళనను అణచివేయడానికి అధికారులు అనుసరిస్తున్నవిధానాలకు నిరసనగా క్విలన్‌లోని కలెక్టర్ కార్యాలయం ముందు రేపు నిరాహారదీక్షను ప్రారంభించగలనని పార్లమెంటు సభ్యుడు, మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎం. ఎన్. గోవిందన్‌నాయర్ నేడు ప్రకటించారు. పోలీసుల అత్యాచారాలపై న్యాయ దర్యాప్తును జరపించాలని అరెస్టుయినవారిని విడుదల చేయాలని విద్యుత్ రేషన్‌ను పెంచాలని ఆయన కోరారు.

### నంబూద్రిపాద్ విడుదలకు కమూనిస్టు పార్టీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: కేరళ ఆందోళన సందర్భంగా అరెస్టు అయిన శ్రీ ఇ ఎం ఎస్ నంబూద్రిపాదీ, శ్రీ శ్రీకంఠన్‌నాయర్ ప్రభృతులను వెంటనే విడుదల చేయాలని విద్యుత్ రేషన్ కార్డులను పూర్తిగా పునరుద్ధరించాలని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం నేడు విజ్ఞప్తి చేసింది.

## విజయవాడలో సిబ్బంది మహాసభ— ఫిబ్రవరి 5 నుంచి 10 వరకు :

విజయవాడ, ఫిబ్రవరి 2 తమ్ము తరగతి ఉద్యోగస్థుల 9వ అఖిలభారత యిక్కడ తారవద నగరంలో (రణ స్టేడియం (గ్రౌండ్సులో) ఫిబ్రవరి 8, 9, 10 తారీఖులలో జరుగుతుందనీ 5వ తారీఖు సాయంకాలం 5 గంటకు కేంద్ర మంత్రి డా. కె ఎల్. రావు బహిరంగ సభకు ప్రారంభోత్సవం చేస్తారు. భారత యూనియన్ అధ్యక్షులు శ్రీ జి బోమ అధ్యక్షత వహిస్తారు. శ్రీ మాత్రమే వినియోగించవలసి ఉంటుంది. తులు డి. జ్ఞానయ్య, ఎన్. మధుసూదన్‌రావు విధానం ఖరుంటాయి, దేశానికి, ఇ. ఎక్సు. జోసెఫ్, బి. డి. వో, జె. సి. కుంగ్రా, ఎన్. రాజన్ ప్రసంగిస్తారు.

6వ తారీఖు ఉదయం 8 గంటలకు జాతీయ జెండాను శ్రీ కె జి. బోమ, ఎన్. ఎన్. పి. టి ఇ. జెండాను శ్రీ డి. జ్ఞానయ్య, ఎ ఐ పి. ఇ యు (మూడవతరగతి) జెండాను శ్రీ ఎ. ఎన్. రాజన్ ఆవిష్కరిస్తారు. సాయంకాలం 5 గంటలకు సభపట్ట జరుగుతుంది.

కలకత్తా, ఫిబ్రవరి 1 : తూర్పు పాకిస్తాన్ సైన్యాధిపతి మేజర్ జనరల్ ఖజల్ మక్కీన్ ఖాన్ నేడు విమానంలో జెస్సూర్ బయలుదేరి వెళ్ళారు.

## నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని ఇందిర చర్చలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 2 ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఆంధ్రప్రదేశ్ మద్రాసు, మైసూరు, రాజస్థాన్ ముఖ్యమంత్రులతో వేర్వేరుగా చర్చలు జరిపారు చర్చనీయాంశాలలో ఆహార సమస్య ఒకటని అధికారవర్గాలు తెలిపింది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : ఇక్కడ జరుగుతున్న ఇంటర్ రైల్వే క్రికెట్ పోటీలో నిన్న కలకత్తా పోర్ట్ కమీషనర్స్ జట్టు మొదట బ్యాటింగ్‌లో 3 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. రైల్వే బోర్డు జట్టు 405 పరుగులు చేసింది.

రైల్వే జట్టు మొదట 294 పరుగులు చేసింది. నిన్న లంచ్ విరామానికి కొంచెం ముందుగా అంతా అవుటయ్యారు.

మొదట 134 పరుగులు చేసిన లిలి విం బాల్‌కరీ నిన్న మరి 33 పరుగులు చేసి అవుటయ్యారు.

### రంజీ ఫైనల్స్‌కు బొంబాయి జట్టు చేరిక

బొంబాయి, ఫిబ్రవరి 2 : రంజీట్రాఫీ ఫైనల్స్ పోటీలో 18వ సారిగా బొంబాయి ఫైనల్స్‌కు చేరుకున్నది. నిన్న తూర్పు జోనుకు వోడించి బొంబాయి జట్టు ఫైనల్స్‌కు చేరుకుంది.

## పాక్ సర్వాధికారి ముగ్గురు భారతీయులు పరారీ

ఫిరోజ్‌పూర్, ఫిబ్రవరి 2: పశ్చిమ పాకిస్తాన్‌లోని లియాల్ పూర్‌వద్ద ఉన్న నిర్బంధం శిబిరంనుంచి ముగ్గురు భారతీయులుతప్పించుకొన్నారని తెలిసింది. వారిని వెంటనే నిర్బంధంలో ఉంచవలసిందిగా పశ్చిమ పాకిస్తాన్‌లోని పోలీసుస్టేషన్లన్నిటికి ప్రభుత్వం ఆదేశించింది

ప్రతివాదులు : సాగిరాజు సూర్యనారాయణరాజు వగైరాలు ఈ నెలబరులో ప్రతివాది సాగిరాజు సూర్యనారాయణరాజు పేలు నోటీసులు తీసుకోకుండా avoied చేస్తూయున్నాడు. 1 వ ప్రతివాది appearance నిమిత్తము ది 7–2–1966 సంవత్సరం తేదిని వాయిదా. ఆరోజు పోదు కానియెడల exparte చేయబడును

D.L. Narasimharao, B.A.B L.,
Advocate for DHR'S

తీపువరం, 10–1–66

## కొగిజేడు గ్రామ పంచాయితీ కెండరు నోటీసు

ఒంగోలు తాలూకా, కొగిజేడు గ్రామములో యీ క్రింది పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు చేయువారు మొదలుగ గల [illegible] సంభవమని తెలుపుచున్నది. [illegible] ఫిబ్రవరి రెండవవారంలో ప్రధాన పేనాలు సమావేశం జరుగుతుంది. యులోనే వైమానిక పేనాలు సమావేశం కూడా జరుగవచ్చు

గత సెప్టెంబర్ నాటి పోరాటంలో నౌకాదళ పోరాట సమస్యలేమీ ఉత్పన్నం కానందుననే నౌకాదళ పేనాలు సమావేశం జరిగే ప్రసక్తి లేదు.


# ఆంధ్రపత్రిక

## పరాభవ ఉగాది సంచిక

ఆంధ్రపత్రిక పరాభవ సంవత్సరాది సంచిక ఉగాదినాటికి వెలువడగలదు కొబటి రచయితలు, చిత్రకారులు తమ రచనలను సాధ్యమైనంత త్వరలో మా కార్యాలయానికి పంపవలసిందిగా కోరుతున్నాము

—సంపాదకుడు.



# మా 22వ బ్రాంచి ప్రారంభము

## సుదర్శన్ ట్రేడింగ్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : కాలికట్ - 2

SUDARSAN TRADING COMPANY LTD. Regd. Office CALICUT-2 STC

ఇండియాలో చిట్ ఫండ్లను భారీయెత్తున నడుపువారు

తమ విజయవాడ బ్రాంచిని

## 2-2-1966 తేదీ

23/464, ఏలూరు రోడ్, బకింగ్‌హాంపేట

విజయవాడ-2 నందు

శ్రీ జనాబ్ ఎస్. ఎం. ఏ. ఖుద్దూస్

ఛేర్మన్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్

వారిచేతుమున ప్రారంభించితిమని ప్రకటింప మిక్కిలి సంతసించుచున్నారు

ST/24/AAB.


## ఐదేశి మారక ద్రవ్యం వృద్ధికి దిగుమతి సుంకాల హెచ్చింపు

### ప్రపంచబ్యాంకు సూచనదృష్ట్యా ప్రభుత్వనిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 2 : అమూల్యమైన విదేశీమారక ద్రవ్యం, పొదుపు చేసేందుకుగాను, వివిధ వస్తువులపై అధిక దిగుమతి సుంకం విధించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది

ప్రపంచ బ్యాంకు చేసిన ప్రతిపాదనల ప్రకారం, ఈ అధిక దిగుమతి సుంకం విధింపు అవిశ్రాంతం అయింది దేశ ఆర్థిక వ్యవస్థకు స్థాయి పెక్కాలంటే రూపాయివిలువ తగ్గించటంగాని, దిగుమతి సుంకం హెచ్చింపుగాని జరగాలని ప్రపంచ బ్యాంకు సూచించింది

రూపాయి విలువను లగ్గిస్తే దేశంలోనూ, విదేశాలలోనూ అనేక చిక్కులుంచ ఎదుర్కోవలసి రావటంచేత, ప్రభుత్వం రూపాయి విలువను తగ్గించే అవకాశంలేదు. ప్రత్యామ్నాయంగా, దిగుమతి చేసుకునే కొన్ని వస్తువులపై, 15 శాతం కస్టమ్స్ డ్యూటీ దిగుమతి సుంకం విధించటం జరుగవచ్చు కొంత కాలం క్రింద, కొన్ని వస్తువులపై 10 శాతం కస్టమ్స్ డ్యూటీ దిగుమతి సుంకం విధించటం జరిగింది ఫలితంగా, రు 800,000,000 విదేశీమారకద్రవ్యం, అదా అవటమేగాక ప్రభుత్వానికి సుమారు నేలు మిలియను రూపాయలు రెవిన్యూ చేకూరింది

ఖరీదు, కృత్రిమ నీళ్ళు, రబ్బరు వస్తువులు, విద్యుత్ పరికరాలు, ఇనుము సంబంధించిన ఇతర లోహాలు, అనేక పరిశ్రమలకు కావలసిన విభాగాలు మొదలైన వాటిపై కస్టమ్స్ డ్యూటీ దిగుమతి సుంకం విధించడానికి అవకాశం ఉంది.

### మండలి చర్చలకు సైగాన్ హనోయ్‌లను ఆహ్వానించాలి'

#### అమెరికా ప్రతిపాదన

న్యూయార్క్, ఫిబ్రవరి 1 వియత్నాంపై భద్రతామండలి లో జరిగే చర్చకు ఉత్తర, దక్షిణ వియత్నాం ప్రతినిధులను ఆహ్వానించాలని అమెరికా నేడు ప్రతిపాదించింది

ఆ రెండు దేశాల ప్రతినిధులు హాజరు కావడంవల్ల లాభదాయకం కాగలదని అమెరికా ముఖ్య ప్రతినిధి శ్రీ ఆర్థర్ గోల్డ్‌బర్గ్ అన్నారు

## జమ్మూ-సియాల్ కోట రంగంలో ఉపసంహరణ

జమ్మూ, ఫిబ్రవరి 1 జమ్మూ—సియాల్ కోట రంగంలో సైన్యాల ఉపసంహరణ నిర్ణీత పథకం ప్రకారం కొనసాగుతున్నది. భారతీయ సైనికులు మందుగుండు పాతరలు తొంగించి, రక్షణ స్థావరాలను నిర్మూలిస్తూంటం నేడు లక్ష్యంగా వెళ్లిన పత్రికా విలేకరుల బృందం చూచింది

భారత్, పాకు సైన్యాలు వాస్తవ ఆదీనప్రాంతరేఖలుంచి వెనుకకు జరగలేదక ఉపసంహరించుకుని, ఒప్పందాన్ని మండలాన్ని సంప్రదించుకున్నాయి.

## న్యాయమూర్తి సత్యనారాయణరాజు

(1 వ పేజీ తరువాయి)

ఆయన ఆరోగ్యం బాగుపడుతున్నదని, ఆయనకు చికిత్సచేస్తున్న డా. ఆర్. కరోలి తెల్పారు.

జాక్సన్ విన్న కాంగ్రెసుకువంపిన సందేశంలో లుగా పేర్కొన్నారు: వెనుకబడిన దేశాల అధిక జనాభా సమస్యను పరిష్కరించడంలో సహాయపడడానికి మనం సిద్ధంగా ఉన్నాం. అయితే ఈ సమస్య విషయంలో పలానా విధానాన్ని అవలంబించాలని ఏ దేశాన్నీ మనం కోరం అలా కోరకూడదు. అది జాతికి, వ్యక్తులకు, సంబంధించిన విషయం. దానిలో మనం జోక్యం చేసుకోకూడదు. ఏ సందర్భంలో అయినా ఇతరులు కోరితేనే మనం సహాయం చేస్తాం. పైగా ఈ సహాయాన్ని పలానా దారులకు, శిక్షణకు, రవాణాకు, విద్యా పరికరాలకు మాత్రమే వినియోగించవలసి ఉంటుంది. ఎదురైన సమస్య. దాని నిర్ణయాలు అమెరికా తీసుకోగలం చేయడానికి మనం సవాలు చేస్తున్నది.

రాజకీయ పరిష్కారం, శాంతిదృక్పథం నుంచి అమెరికా ఇటీవల చేసిన ప్రచారం గురించి వాస్తవం ప్రపంచానికి తెలిసింది.

జాతీయ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు అమెరికా బద్ధ విరోధి అనీ, ప్రపంచ శాంతి భద్రతలకు ఉద్దేశపూర్వకంగానే భంగం కలిగిస్తున్నదనీ ప్రపంచానికి విదితమైనది.

### అమెరికాకు జపాన్ మద్దతు

టోక్యో— భద్రతా మండలిలో వ

# ్యవస్థలో స్వయం
# కొన్ని సూచనలు-1

రూపాయలనుంచి 1965 లో 15 వేల కోట్లకు పెరిగింది. పైన పేర్కొన్న మన లోనే వ్యవసాయోత్పత్తులు 54.2 మిలి ్ టన్నుల నుంచి 87.2 మిలియను లకు పెరిగింది. పరిశ్రమల ఉత్పత్తి 73.5 నుంచి 179 5 కు పైకి ఉక్కు, సిమెంటు, చక్కెర పరిశ్రమలలో ఉత్పత్తి 300 శాతం పరిశ్రమలకు కుదురు బాగా విస్త మిషనులవంటి మన్నికైన ఇంజ గాలు గూడ మన దేశంలో తయా మికంగా అభివృద్ధి చెందిన దేశా గుమతి అవుతున్నాయి.

మొదలయిన రంగాలలోను అభి ంది. విద్యారంగంలో ప్రాథమిక లో విద్యార్థుల సంఖ్య 1966కు మునులు, కళాశాల స్థాయిలో ్య 11 లక్షలు అయింది. ఇంత రిగినా దేశంలో ఆర్థిక సంక్షో ది. పరిశ్రమల నిర్వాహకుడు, కా రచయిత, రాజనీతిజ్ఞుడు పంచి సామాన్య ప్రజ నిరాశ దేశ పరిస్థితిని రిజర్వు బ్యాంకి

**రార్జీ జె. వైద్య**

రుచితంగా సంగ్రహించి చెప్పింది, ఉటంకిస్తే పరిస్థితి విశదం అవు కంట్రోలు రిజర్వు బ్యాంకి 1964—65 1954వరం కరెన్సీ, ఫైనాన్సుల వివేదికలో మన్నా అన్నది:— దేశ ఆర్థిక వ్యవస్థను మూడు పెద్ద సమస్యలు ఎదుర్కొంటున్నాయి. (1) ధరలు ముఖ్యంగా ఆహార ధాన్యాల ధరలు పెరగడంవల్ల కలిగిన సంక్షోభం (2) పెట్టు బడి మార్కెటులో సంక్షోభం. (3) విదేశీ ద్రవ్య సంక్షోభం అన్ని విధాల, అంతటా లోట్లు ఏర్పడ్డాయి.

టోకు అమ్మకం ధరల మూచి ప్రథమ ప్రణాళిక ప్రారంభ కాలంలో 111.8 నుంచి 1965 అక్టోబర్‌లో 166 పాయింట్లకు చేరింది. 1963 డిసెంబర్‌లో ఎక్కడం ప్రారంభించిన ధరలు 1964 తరుగు కాలంలో ఎక్కువై ఆ సంవత్సరం జూలై, సెప్టెంబరులలో దాదాపు 8.2 శాతం కు హెచ్చింది. 1961 లో తృతీయ ప్రణాళిక ప్రారంభమయినది మొదలు రూపాయ మూడోవంతుకుపైగా విలువ కోల్పోయింది.

ఆహారరంగంలో అభివృద్ధిమరీనిరాశావహంగా ఉంది. 1951 లో ప్రథమ ప్రణాళిక ప్రారంభంలో 112.5 నుంచి 1965 అక్టోబర్ 16 న తేదీకి 170.5 కి పెరిగిన ఇండెక్సు సంఖ్య ప్రజాసామాన్యం చిక్కులను స్పష్టంగా చూపించడంలేదు. జోనల్ పద్ధతివల్ల క్రమబద్ధంగావున్న మార్కెట్లు పాయి దేశమంతటా వివిధ ఆహార ధాన్యాలు దొరకడం దుస్తరమైంది.

అర్థికాభివృద్ధికి అనివార్యమైన పెట్టు బడి మార్కెటు అస్తవ్యస్తంగా వుంది. యూనిట్ ట్రస్టీ పెట్టుబడుల విలువ, జాత పుస్తకాలలో కన్నా మార్కెటులో 1.6 శాతం విలువ కోల్పోయాయి. కేంద్ర ప్రభుత్వం 1965—66 లో ప్రజలనుంచి 270 కోట్ల రూపాయలు అప్పు పేకరించదలచింది. గాని 97.32 కోట్ల రూపాయలు మాత్రమే పేకరింపగలిగింది. ఇటీవలి సంవత్సరాలలో రిజర్వు బ్యాంకు తగినంత సహాయం చేయడం వల్లనే ప్రజలనుంచి ఉద్దేశించిన అప్పులు పేకరింప గలిగింది. ప్రజలనుంచి పేకరించ జాలని అప్పు మొత్తాలను రిజర్వుబ్యాంకి ఇవ్వడంవల్లలోటు అర్థిక్యోపస్థ ఎక్కువైంది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖామంత్రి 1965—66 బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు.

ఇక దేశంలోని పరిశ్రమ రంగంలో కొత్త పరిశ్రమల స్థాపనకు అవసరమైన పెట్టుబడి మాత్రమేకాక, స్థాపిత పరిశ్రమల విస్తరణకు అవసరమైన పెట్టు బడి, తక్కిన యంత్రాల వాడకం అవసరం కూడా పెరిగాయి. మనం మన ప్రణాళికను 951 కోట్ల విదేశీ ద్రవ్యం వినిమయంతో ప్రారంభించినా, నేడు 134 కోట్ల రూపాయల విలువగల అంగారంతోనూ పట్టబద్ధమైన విలువలు 200 కోట్లు మించిపోయినట్లే, వినిమయాన్ని భారీ చేశాము. దీనివల్ల అర్థిక వ్యవస్థ అభివృద్ధి రేటు తగ్గి మందగించి, మరి వరకుల దిగుమతి తగ్గడంవల్ల పెక్కు పరిశ్రమలు విస్తీర్ణమైన ఉత్పత్తిని సాధించ లేకపోయాయి. ఈ సందర్భంలో విదేశద్రవ్య సంక్షోభాన్ని తగ్గించడానికి దేశంలో విరుప యోగంగా పడిన అంగారంను పేకరించవ డానికి ప్రభుత్వం బంగారు బాండ్ల పథకాన్ని ప్రారంభించడం ప్రశంసనీయం. అయితే ఈ పథకం విజయం అంగారంపై నియం త్రణం తొలగినప్పుడే సాధ్యమవుతుంది. ప్రభుత్వం ఈ అంగారంను విదేశాలకు రవాణా చేయక అంతర్జాతీయ ద్రవ్య నిధికి ధార పత్రంగా ఉంచడం అత్యంత ముఖ్యం.

మన అర్థిక సంక్షోభానికి కారణమంతా మన ప్రణాళిక పద్ధతిలోనే వుంది. ద్వితీయ తృతీయ ప్రణాళికలలో మనం మన దేశానికి మూల పరిశ్రమ మనదిగా వ్యవసాయాన్ని, కొనుగోలుదారులకు అవసరమైన వస్తువులు తయారుచేసే పరిశ్రమలను ఉద్దేశించి భారీ పరిశ్రమలకు ప్రాధాన్య మిచ్చాము. ఈ భారీ పరిశ్రమలకు పెట్టుబడి హెచ్చుగా పెట్టవలసి ఉంటుంది. ఇవి పూర్తయే పరిమితి కూడ చాల దీర్ఘమైనది. దీనివల్ల వ్యవసాయ కొనుగోలు వస్తువుల పరిశ్రమలూ అవసర మైనపెట్టుబడిలేకపోయి, ప్రజలకుఅవసరమైన వస్తుత్పత్తిలో నెమ్మకదిడి పోయాయి. భారీ పరిశ్రమలలో పెద్ద మొత్తాలు పెట్టు బడి పెట్టడంవల్ల ప్రజల చేతిలో డబ్బు మన

నా వ్యవస్థ
కైపై ఆధారపడి ఉండాలని అవసరం
స్పష్టమయింది.

పంచవర్షీయం ఎక్కువవుతున్న వర్త మాన ప్రపంచంలో స్వశక్తిపై ఆధారపడడ మంటే స్వయం సంపూర్ణత్వమనిగాని, పార్శ్వ భౌమత్వమనిగాని భావించరాదు. అది అసాధ్యం మాత్రమేకాదు. ఆత్మహత్యా సదృశం కూడ. స్వశక్తిపై ఆధారపడడమంటే, మన రక్ష ణకు పొర విదియోగానికి అవసరమైన వస్తువు లను సాధ్యమైనంత హెచ్చుగా ఉత్పత్తి చేయడానికి, మన మిత్ర దేశాలకు అవసర మైన వస్తువులను ఉత్పత్తి చేసి, మనం ఉత్పత్తి చేయలేని వస్తువులతో వాటిని వినిమయం చేయడానికి వీలుగా మన అర్థిక వ్యవస్థను బలపరచుకోడం మాత్రమే. భిన్నం తరంగా చెప్పవలసి వస్తే, పనికున్న కొద్ది పాటి సాధన సంపత్తిని సాధ్యమైనంతవాడుగా వినియోగించుకోడం అన్నమాట. మన పంచ వర్ష ప్రణాళికలు 1951 నుంచి కచ్చితంగా చేయదలచింది ఈ పనినే. ఇకపోగా ఇంత వరకు 20 వేల కోట్ల రూపాయలు పెట్టు బడి పెట్టడం జరిగింది కనక మన ప్రణా ళికా రచనా ఫలితాలు గమనించండం అవసరం.

ప్రణాళికలు ప్రారంభించిన మొదలు జాతీయాదాయం 1951లో 850 కోట్ల

తులు గలవారుగాక, బాధ్యతలు లేని విద్యార్థులు ఈ విద్యమంలో చేరి, దాన్ని అరాజకస్థితికి తీసుకుపోతున్నారంటే, కేర ళలో అతివాదులు విద్యార్థులను రెచ్చగొట్టి ప్రభుత్వంపై— అక్కడ ఇప్పుడు రాష్ట్రపతి ఏరి పాలనం సాగుతున్నది గనుక— రాష్ట్రపతిపై, అనగా రాజ్యాంగ ధర్మంపై కూటయుద్ధం—సాగి స్తున్నారని విదితం అవుతున్నది శ్రీ ఎ కె గోపాలన్, నిరాహార దీక్ష మొదలైన ఉదంతాలు కూడా విషయం ఇది అని చెబుతున్నాయి

ఇక్కడ అతివాదులు చైనా పద్ధతులను అనుసరిస్తున్నా రన్నది నిస్వివాదాంశం తాము అంతగా బయటపడకుండా వెనుక ఉండి, ఇతరులను రెచ్చ గొట్టి సాహసానికి పోరాజాన్ని సాగించడం ఈ పద్ధతిలోని ప్రథమ సూత్రం ఆ సూత్రాన్ని ఇప్పుడు కేరళలో అమలుజరుపు తున్నారు అక్కడి పట్టణాలలో ప్రారంభమైన అరాజకం రాష్ట్రంలోని ఇతర ప్రాంతా లకు విస్తరించడం మొదలైనా అది పెద్ద ఎత్తుమీద జరుగుతున్న పని అని తెలుస్తున్నది. ప్రభుత్వం ఇప్పుడు శ్రీ సంబూద్రి పాడ్‌ను నిర్బంధంలోకి తీసు కొనడం చూస్తే వారు ఇతరులు విషయాన్ని అర్థం చేసుకున్నట్లు కూడా అర్థం చేసుకోవలసి వస్తున్నది.

ఇప్పుడు ఇక్కడి కేరళలో ఆహార సమస్య నెలకొంగా ప్రారంభమైన ఈ అరాజకాన్ని త్వరితగతిని అణిచివేయకపోతే, ఈ జాడ్యం ఇతర రాష్ట్రాలకు కూడా వ్యాపించవచ్చు అందుకు ఈ ఆహార సమస్యే కారణం కావాలని లేదు. కాని దేశంలో పరిస్థితులనుబట్టి ఈ సమస్య జటిలంగా ఉన్నదిగనుక, అతివాదులు దీనిని తమ ప్రయో జనాలకు ఉపయోగించుకోంటు న్నారు ఈ విషయాన్ని ప్రజా స్వామ్య ధర్మావలంబులైన ఇతర రాజకీయ పక్షాల నాయకులు గ్రహించవలసి ఉంది కాని అట్లా గ్రహిస్తున్న జాడ కని పించదు. కొందరు కొత్తరికి మైన త్రుంచివెయ్యాలి.

ఉద్యమాలనుగూర్చి ఆలోచిస్తు న్నారు వీరి దృష్టి ముందు ధాన్యం ఎన్నికల మీద తప్ప దేశం ఏమవుతున్నది అన్న దాని మీద ప్రసరిస్తున్నట్లు కనిపిం చడం లేదు.

ఈ పరిస్థితిలో ప్రభుత్వం అనుసరించదగిన విధానం ఒక్కటే. కేరళలో ఆహార విష యంకంగా ఏర్పడి ఉన్న కష్టాన్ని పరిష్కరించేందుకు గట్టిచర్యలు చెయ్యడం; ఆ యత్నం ఎలాగు తూనే ఉంది. కండివరిత్వుడు ప్రారంభమయిన అరాజకాన్ని నిర్దాక్షిణ్యంగా అణచివేయడం దీనిని అణిచివేయడానికి కారణం ఉంది ఈ అరాజకంలో "లింపావో సూత్రం" వావన లభించింది. ఇ విన రించదనీయకూడదు ప్రగ్గలోనే త్రుంచివెయ్యాలి.

# జపాన్ ఆర్థిక
## వ్యవస్థ అభివృద్ధి
### స్వేచ్ఛావాణిజ్యమేముఖ్యకారణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 : జపాన్ అర్థిక వ్యవస్థలోని ప్రైవేటు రంగం అత్యంత చైతన్య వంతమైనదనీ, పోటీతో కూడు కొన్న వాణిజ్య స్వేచ్ఛను చాలావరకు నిలుపు కొన్నదనీ జపాన్ విదేశాంగ శాఖ ప్రత్యేక సలహా దారు పాబురో ఒకిటా పేర్కొన్నారు.

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం జపాన్ ప్రభుత్వం పెక్కు ప్రణాళికలను రూపొందిం చినదనీ, అయినా జపాన్ అర్థిక వ్యవస్థ ప్రణాళికాబద్ధం కాదనీ, ప్రైవేటు రంగా నికి ఆధిక్యం ఉన్నదని ఆయన వివరించారు.

జపాన్ అర్థిక వ్యవస్థలోని కొన్ని విషయా లలో ప్రభుత్వం జోక్యం చేసుకొన్నప్పటికీ, అర్థిక వ్యవస్థ స్వేచ్ఛాయుత వాణిజ్యంపైనే ఆధారపడి ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

స్వేచ్ఛా వాణిజ్యయుతమైన అర్థిక వ్యవ స్థలో సైతం ప్రణాళికా పద్ధతులు ఉప యోగకరమనే అవగాహన క్రమంగా పెం పొందుతున్నదనీ, అయితే జపాన్ ప్రభుత్వ ప్రణాళికలు ప్రైవేటు సంస్థలకు మార్గ దర్శకంగా ఉంటాయనీ, ప్రభుత్వ రంగంలో సంస్థల విషయంలో మాత్రం ఆ ప్రణాళికలు కట్టుదిట్టంగా ఉంటాయనీ ఆయన అన్నారు.

జపాన్ అర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఉత్పా దక పరిశ్రమలు సత్వరవిస్తరణ కారణమనీ ఆయన అన్నారు. భారీ, రసాయనిక పరి శ్రమల ఉత్పత్తి మొత్తం పారిశ్రామికోత్ప త్తిలో 51 శాతం ఉన్నదని ఆయన అన్నారు.

సైనిక వ్యయం తగ్గింపు, అంగబలం హెచ్చుదల, సాంకేతికంగా కొత్త పద్ధతులు, దేశంలో కొనుగోలు శక్తి పెరుగుదల, ఎగు మతుల అభివృద్ధికి అవకాశాలు, జపాన్ అర్థిక వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడినదని ఆయన పేర్కొన్నారు.

జపాన్‌లో ప్రైవేటు, ప్రభుత్వ రంగాల మధ్య సంఘర్షణ లేదని ఆయన అన్నారు.

1964— ఆడిట్ నివేదిక తెలుపుతున్నది.

1965 జూన్ నెలలో లక్ష రూపాయల విలువచేసే, 3,000 మణుగుల బియ్యం, గోధుమలు, గోధుమ రవ్వ, పిండి మొదలయి నవి నాన కురిసి గిడ్డంగిలో కారడంవల్ల పాడ య్యాయి. గిడ్డంగి కురుస్తున్నదని అధి కారులకు ఎంత చెప్పినా బదు సంవత్సరాల వరకు వారు పట్టించుకోలేదు. ఇటీవల 1965 జూలై 30 వ తేదీన రాంచీ స్టేష నులో దిగిన 2250 బస్తాల ఆహార ధాన్యా లలో సగం మానవ మాత్రుడు తినడానికి తగినట్టుగాలేవు. రైల్వే అధికారులు వాగనులను కేటాయించనందున ఈ ఆహార ధాన్యాలు విశాఖపట్నం వోడరేవులో ఆరు వారాలకు పైగా ఎండకు ఎండి, వానకు తడిసినవని ఆడిట్ నివేదికలు తెలుపుతున్నాయి.

ప్రణాళికలో మార్పు చేయవలసిన మలోక అంశం ద్రవ్యోల్బణం. ద్రవ్యోల్బణాన్ని ప్రభు త్వం అభివృద్ధికి కీలకంగా వినియోగిస్తున్నది. ఈ పద్ధతితో మార్పు జరగాలి. ఇప్పుడు ధరలు పెరిగినందుకు మనం ఆశ్చర్యపడవలసిన్కరలేదు. ఎందుకంటే, ద్వితీయ, తృతీయ ప్రణాళిక లలో ద్రవ్యోల్బణాన్ని అభివృద్ధికి సాధనంగా గ్రహించారు గనుక. ఈ ప్రణాళికలలో భారీ పరిశ్రమలకు ప్రాధాన్య మివ్వడమేకాక, ద్రవ్యా ధారాలకు నిలవకు మించిన లక్ష్యాలు నిర్ణ యించబడ్డాయి. ఈ ద్రవ్యాధారాలలో మొట్ట మొదటిది ప్రత్యక్ష పన్నుల వసూలు. ఈ సందర్భంగా పన్నుల విషయంలో పండితు డైన శ్రీ ఎన్. ఎ. పాల్కీవాలా మన దేశానికి పెట్టిన "మితి మీరిన పన్నుల భారం మోసే దేశం" (హైయస్ట్ ట్యాక్సెడ్ నేషన్) అనే పేరు ప్రజల నామూలు మాటగా వ్యాప్తి చెందింది.

# లేఖలు:
## సహకార వ్యవసాయం

అయ్యా !

దేశం మొత్తం మీద సహకార విధానం పులో గమనం బాగా జరగాలనేది ప్రభుత్వ ఆశయం. ఆంధ్ర రాష్ట్ర స్థితిలో చించినపుడు సహకార ఉద్యమం మరీ అధ్వాన్న స్థితిలో ఉంది. సహ కార రంగంలో ప్రతి చిన్నవిషయానికి ప్రభుత్వ జోక్యం అత్యధికం. అందుచేత ప్రజల యూజ మాన్యాన కాక ప్రభుత్వ యూజమాన్యానే దాదాపు రాష్ట్రంలో సహకార విధానం జరుగు తున్నట్లు మ్మాలంగా చెప్పవచ్చు.

ఇటీవల కేంద్ర సహకార శాఖామాత్యులు శ్రీ యస్. కె. డే గూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాలం గడిచే కొద్దీ ప్రజల యూజమాన్యంపోయి ప్రభుత్వ పెత్తందారీ తనం ప్రబలుతోంది. అందులో ముఖ్యంగా సహకార వ్యవసాయ రంగంలో ప్రజల జోక్యంకన్న ప్రభుత్వం ఎక్కువగా ఆధిపత్యం వహిస్తున్నది. పభుత్వం కేవలం పాము మాత్రా పశిష్టులుగా తయారవుతున్నారు. నియం తృత్వ దేశాల్లోవలె ఇక్కడ గూడా ప్రభు త్వమే సహకార వ్యవసాయ సంఘాలు నడిపి, పభుత్వం తెలియదు. మేము ఆట్టి సూచన ఎప్పుడు ఎక్కడా చేసియుండలేదు. మేము సూచన చేసినట్లు వారు ఎక్కడ చూచిరో మాకు అర్థము గాకుండా యున్నది.

(2) దొమ్మర్లను ప్రైమరీ లిస్టులో కాదుగాని డినోటి షైడ్ లిస్టులో చేర్చమని మాత్రం నివేదన చేసినది వాస్తవము. ఎందు కనగా దొమ్మర్ల ఆచార వ్యవహారాలు, వారి సంప్రదాయ వృత్తులను గమనించి వారిని డినోటి షైడ్ లిస్టులో చేర్చుట మంచిదని మా అభిప్రాయము.

(3) మోచులను షెడ్యూల్డు కేస్ట్స్ నుండి తొలగించమని చెప్పినది అయ్యా మేమీ కాదని మా అభిప్రాయము. ఎందు కనగా సంఘములో మోచులు ఇతర సభ్యు లతోపాటు అన్ని సాంఘిక పక్కులు అనుభ విస్తూ, సభ్యులు యిండ్ల మధ్యనే నివసించు చున్నారు. పైగా సంఘము వారియెడ అస్పృ శ్యతను గూడా పాటించుటలేదు. ఈ కారణాలవల్ల మోచులు షెడ్యూల్డు కాస్ట్స్ కారని మా అభిప్రాయము. కనుక ఇందులో ఏ విధమైన అన్యాయము, అక్రమముగాని శాస్త్రధారములేనిదిగాని ఎంతమాత్రము లేదని తెలుపుచున్నాము.

బి. లక్ష్మీణదేవి ఎం. ఎల్. ఏ.
(అధ్యక్షులు, అనంతపురంజిల్లా, దళితజాతుల సంఘం.)

# * * దినఫలం * *

మాతవ వ్యవహారాలు: ఫిబ్రవరి 3 గురు వారం ఉదయం గం 8.6 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. సాయంత్రం గం. 5.10 వరకు నక్షత్రం మంచిది కాదు. తరువాత మంచిది. 4 శుక్రవారం తిథి మం చిది కాదు. నక్షత్రం మంచిది.

ప్రయాణాలు: ఫిబ్రవరి 3 గురువారం ఉదయం గం. 8.6 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. సాయంత్రం గం. 5.10 వరకు నక్షత్రం మంచిదికాదు (కాలయోగం మంచిది కాదు) తరువాత మంచిది (సిద్ధ యోగం మంచిది) 4 శుక్రవారం తిథి మంచిది కాదు. నక్షత్రం మంచిది (పద్యాన్నాం గం. 2.31 వరకు లంబయోగం మంచిది కాదు. తరువాత ఉత్పాతయోగం మంచిది కాదు) (నర్జుముచు, దుర్ముహూర్తముచు గమనించ వలెను.)

జన్మదినఫలం: ఫిబ్రవరి 3— వృత్తి వ్యాపారాల్లో పాటవారి పోటీ ఎదుర్కొని అనుకూలతను సాధించగలరు. కొన్ని వ్యవహా రాల్లో మీరు మొగమాటాలకు లోంగి పోవడంవలన మీకు అంతగా సంబంధం లేని కార్యభారాన్ని వహించవలసి వస్తుంది. ఆదాయం మామూలుగానే ఉన్నా, సమయా నికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. ఉద్యోగంలో కార్యభారం పెరిగినా, మీ కృషిని అధికారులు గుర్తించగలరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబవ్యవహారాలు సంతృప్తి కరంగా ఉంటాయి. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు రాజకీయ నాయకులకు మంచి సమయం.

3-2-1966 గురువారం

(శక సం. 1887 మాఘమాసం 14)

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుగ్గా సాగుతాయి. ప్రయాణాలు కొం తెం శ్రమమీద ఫలిస్తాయి. సంతోషకర మైన వార్తలను వింటారు. అశ్వినీ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

వృషభం

అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో మిత్రుల సహకారం లభిస్తుంది. రావలసిన డబ్బు వసూయానికి అందుబాటుది లలంకార వస్తువులు కొంటారు. భరణి నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉం టుంది.

మిథునం

కొన్ని వ్యవహారాలు సులువుగా నెరవేరినా పని కొన్నింట్లో శ్రమ కలుగుతుంది. ఉద్యో గంలో అధికారుల ఆదరాభిమానాలను పొంద గలరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. ఆర్ద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

కొన్ని వ్యవహారాల్లో మీరు ఎంత మం చిగా ప్రవర్తించినా అది యితరులకు చెడు గానే కన్పిస్తుంది. అధిక వ్యయం జరగడ్యం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. పుణ కార్యాలు చేస్తారు. ఆశ్లేష నక్షత్ర జాతకుల మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరిం చడం చాలా అవసరం.

సింహం

వృత్తి వ్యాపారాల్లో ముఖ్యమైన పనులు యీ దినం పూర్తి చేయడం మంచిది. సహవాసములో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. విదేశ కాంక్షిపాల్లో పిల్లాం టారు పుబ్బానక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

కన్య

వ్యాపారంలో మీకంటే పెద్దవారు కూడా మీ సూచనాల్ని కోరవలసి వస్తుంది. స్థిరాస్తివ్యవహారాల్లో అనుకూలమైన మార్పు వస్తుంది. పజ్జన సాంగత్యం లభిస్తుంది. చిత్తా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

తుల

ఇదివరకు యేవో కారణాలవలన ఆగి పోయిన వ్యవహారాలను లాభదాయకంగా పూర్తి చేయగలరు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరు తాయి. స్వాతి నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

వృశ్చికం

ఈ దినం కూడా బాగా ఉండదు. సేవాస ముతోకూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాములతో చిర్చి యానికి పడలవేయడం మంచిది. జ్యేష్ఠా నక్షత్రజాతకులు ఏగరిలవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు

కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు లాభాన్ని కలిగిస్తుంది. ప్రయా ణాలు శ్రమమీద ఫలిస్తాయి. కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. మూలా నక్షత్ర జాతకులకు మిగిలినవారి కంటే బాగా ఉంటుంది.

మకరం

మీ స్వంత పనులు సులువుగా నెరవేరినా యితరుల సమస్యలు శ్రమ పొందవలసివస్తుంది. నూతన వ్యవహారాల్లో ప్రయాస కలుగుతుంది. ఆరోగ్యం బాగా ఉండదు. శ్రవణ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం

వృత్తి వ్యాపారాల్లో ఆదాయంతోపాటు వ్యయంకూడా హెచ్చుగుతుంది. రావలసిన డబ్బు వసూయానికి అందుబాటులో సాహిత్య కళాంగాల్లో మీ కృషి రాణించగలదు. శతభిషా నక్షత్ర జాతకులకు మాత్రం అను కూలంగా ఉండదు.

మీనం

సాటివారితో అకారణంగా మాట పట్టిం పులు రాగల సూచనలు ఉన్నాయి. ఉద్యో గంలో మీరిచ్చే విశేషరీతా నమ్మి వ్యవహరిం చడం తగదు. బంధువులకు సహాయం చేస్తారు. రేవతి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవ హరించడం చాలా అవసరం.

—మ హే ష్

# కాంగ్రెస్‌లో దౌర్బల్య
# లక్షణాలు: శాస్త్రివిచారం
## 1963 లో ఒక మిత్రునికి
## లాల్ బహదూర్ వ్రాసిన లేఖాంశాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 : కాంగ్రెస్‌లో జర్గు తున్న పరిణామాలను చూస్తే భయం వేస్తూ ఉంటుంది అని కీ. శ. లాల్‌బహదూర్ శాస్త్రి ఒకప్పుడు (రాజేశ్వర ప్రసాద్‌కు బి.ఎన్. ఎస్ అనేటకు ప్రసిద్ధ ఒక ఉత్తరంలో పేర్కొ న్నారు.

1963లో పాం మంత్రి పదవికి శ్రీ శాస్త్రి రాజీనామా ఇచ్చారు. అప్పుడు వ్రాసిన లేఖాంశం : ఆ ఉత్తరంలో శ్రీ శాస్త్రి కాంగ్రెస్ వ్యవహారాలు : "జిల్లాలో పరిస్థితులు ఎంత అదుపుతప్పాయో అంత అదుపుతప్పి పోతున్నది. దేశంలో పరిస్థితులు, శక్తివంతం అయిన ప్రతిపక్షం ఏదీ తలయెత్తలేదు. ఈ పరిస్థితిలో ప్రభుత్వంలో పనిచేస్తున్న మా బోటివాళ్ళకు కొందరము బయటకువచ్చాము ఏదోచేద్దామనుకునివచ్చాము. అప్పుడు మనపని త్యాగం ఉంటుందనే అనుకున్నాము.

"అయితే ఇంతవరకు శతబోధర్మమైన లక్షణాలు ఏమీ కన్పించడంలేదు. చాలా పెద్ద పని. ఈ కార్య జటువంటిదే. అందువల్ల ప్రారంభంలో ఇందుమూలంగా మాలో అనుమానాలు, సంకోచాలు కల్గడం అశ్చర్యం కాదు. మేము అనుభవజ్ఞులము, పెద్దవాళ్లము క్రింద లెక్క. అటువంటి మాకు ఇది పరీక్షా సమయము. ఇక్కడ దోషం అంతా మాదేనని పిస్తుంది. కాంగ్రెస్ కార్యకర్తలది ఎంత మాత్రంకాదు. ఇప్పుడు మేము బయటికి వచ్చినప్రయోజనంపోయినట్లయితే పరిస్థితి మరింత దారుణమవుతుంది."

శ్రీ శాస్త్రి ఈ తమ ఉత్తరంలో తాను రాజఘాట్‌ను సందర్శించి వచ్చిన ఒక సంద ర్భాన్నికూడా ప్రస్తావించారు. 1963 అక్టోబరు 2న ఇది జరిగింది ఆ సంగతిని గూర్చి ప్రస్తావించి శ్రీ శాస్త్రి ఇట్లా అన్నారు: "అక్కడ ఏవో కొత్త కట్టడాలు కట్టారు. అంతా హడావుడిగానే ఉంది. కాని గాంధీజీ తలవుకు రాగానే మాత్రం కళ్లు నీరు తిరుగుతాయి. మాలో ఇప్పుడు, అధికార వ్యామోహం, సుఖప్రీతి బలిసిపోయి నాయి. జీవితపరమార్థంగాని, అంతకోసం అయిన అర్పణ బుద్ధిగాని ఇప్పుడు కన్పించడం లేదు. కాని గాంధి జీ త్యాగం సంపూర్ణము. సమగ్రము అయినదంటిది"

## అవినీతిపరులకు ఎన్నిక టికెట్లు ఇవ్వరాదు
### మైసూరు శాసన సభలో కాంగ్రెసు సభ్యుని సూచన

బెంగుళూరు, జనవరి 31—అవినీతి పద్ధ తుల ద్వారా ధనం సంపాదించిన వారికి ఎన్ని కలలో టికెట్లు ఇవ్వరాదని మైసూరు శాసన సభలో నేడు కాంగ్రెసు సభ్యులొకరు సూచిం చారు.

ఒక అధికార తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన ప్రసంగిస్తూ, ఎన్నికలలో టికెట్లు ఇచ్చేటప్పుడు ఆయా వ్యక్తులు 1947 నుండి సంపాదించుకొన్న ఆస్తిపాస్తుల వివరాలు తెలియజేయాలని అన్ని రాజకీయ పక్షాలూ ఒక నిబంధనగా అమలు జరుపవలె అని సభ్యుడు సూచించారు.

# అవినీతిపరులకు ఎన్నిక టికెట్లు ఇవ్వరాదు
## మైసూరు శాసన సభలో కాంగ్రెసు సభ్యుని సూచన

బెంగుళూరు, జనవరి 31—అవినీతి పద్ధ తుల ద్వారా ధనం సంపాదించిన వారికి ఎన్ని కలలో టికెట్లు ఇవ్వరాదని మైసూరు శాసన సభలో నేడు కాంగ్రెసు సభ్యులొకరు సూచిం చారు.

ఒక అధికార తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన ప్రసంగిస్తూ, ఎన్నికలలో టికెట్లు ఇచ్చేటప్పుడు ఆయా వ్యక్తులు 1947 నుండి సంపాదించుకొన్న ఆస్తిపాస్తుల వివరాలు తెలియజేయాలని అన్ని రాజకీయ పక్షాలూ ఒక నిబంధనగా అమలు జరుపవలె అని సభ్యుడు సూచించారు.

# విద్యావిధానం పై ప్రభుత్వ అజమాయిషీ

## సెతల్వాడ్ సూచన: ఒకే విధమైన పౌర నియమావళికి దోహదం చేస్తుందని వివరణ

(న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:)

పౌరులందరికీ ఒకేవిధమైన నిబంధనావళి రాధించేందుకు, రాజకీయాలలో కుల తత్వాన్ని నిర్మూలించేందుకు విద్యా విధానం ప్రభుత్వ అజమాయిషీలో వుండడం అవసరమని భారత ప్రభుత్వ మాజీ అటార్నీ జనరల్ శ్రీ ఎం సి సెతల్వాడ్ నిన్న ఇక్కడి పేర్కొన్నారు.

పత్రికా సమావేశంలో ప్రభుత్వ పర్యవేక్షణ కింద, నిర్వహింపబడే విద్యావిధానాన్ని ఏర్పాటు చేసి మన పరిస్థితులకు అనుగుణంగా దానిని వ్యాప్తి చేయాలని శ్రీ సెతల్వాడ్ సూచించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారక ప్రసంగాలలో ఈ ఏడాది శ్రీ సెతల్వాడ్ రెండవ ప్రసంగాన్ని చేస్తూ, విద్యావిధానంలో ప్రభుత్వ అజమాయిషీకి రాజ్యాంగబద్ధత్వమున్న అవరోధాలను గురించి వివరించారు.

రాజ్యాంగానికి సుప్రీంకోర్టు అందించిన వ్యాఖ్యానాన్ని శ్రీ సెతల్వాడ్ వివరిస్తూ, మత సంస్థలచే పాఠశాలలు నిర్వహింపబడడానికి ప్రభుత్వం అనుమతివ్వడమేగాక, ఇతర విద్యా సంస్థలకు వీటికి కూడా సహాయం మంజూరు చేయవలసివచ్చిం దన్నారు.

మత అల్పసంఖ్యాకవర్గాలచే నిర్వహింపబడే విద్యాసంస్థల అల్పసంఖ్యాకపు స్వరూపాన్ని దెబ్బ తీసేవిధంగా ప్రభుత్వం ఎట్టి షరతులను విధించజాలదని ఆయన అన్నారు. లౌకికరాజ్యమైన భారత్ ఈసందర్భంలో ఎంతో తేడా వున్నట్టీ కన్పిస్తోందని ఆయన పేర్కొన్నారు.

ఒకేవిధమైన చట్టాలు ప్రవేశపెట్టబడడానికి, భారత్ మాజీ బిటిష్ పాలకులకు ఎంతగానో ఋణపడి వుందని శ్రీ సెతల్వాడ్ అన్నారు.

శ్రీ సెతల్వాడ్ ఇలా అన్నారు: ఒకేవిధమైన పౌరనిబంధనావళి ఏర్పాటుకు, భారత్ రాజ్యాంగం ప్రభుత్వ విధానానికి ఆదేశం. ఒకేవిధమైన పౌరనిబంధనావళి తయారు చేసేందుకు, హిందూకోడ్ బిల్లు ప్రస్తావన. ఈ కోడ్‌ను 1954 లో ప్రత్యేక వివాహాల చట్టాన్నిచేసి రాజ్యాంగం మరోకార్య తీసుకొంది. వివాహాలకు ఇది ఒకేవిధమైన నిబంధనావళి

హిందువు లేదా ముస్లిం గాని నిబంధనల కింద విడాకులు, వారసత్వాన్ని అదనుగా తీసుకోదలిస్తే వారు ఆ కులంలో అన్యతకోల్పోతారు.

"ఈ కార్యంకు ప్రతిఘటనవల్ల, లౌకిక ప్రతిపదికపైగల విద్యావిధానం ప్రాముఖ్యం తెలుస్తున్నది.

లౌకిక రాజ్యానికి రాజ్యాంగరీత్యా ఎదుర్కొనవలసి వస్తున్న సమస్యలను గురించి నిన్నటి సమావేశంలో శ్రీ సెతల్వాడ్ ఎక్కువగా ప్రస్తావించారు.

పరిమాణ వోటింగ్, ఎన్నికల సమయంలో వర్గతత్వంతోచేసే విజ్ఞప్తులపై నిషేధాన్ని శ్రీ సెతల్వాడ్ సమర్థించారు. సాంఘిక కంగాను, విద్యాపరంగాను వెనుకబడిన తరగతులవారు ఉద్యోగాలు మొదలైనవాటిలో ప్రత్యేక పదుపాయాలు పొందేందుకు రాజ్యాంగంలో వీలు కల్పించబడిందని ఆయన అన్నారు.

అప్పట్నుంచీ పరిగణించబడుతున్నవారికి అనుకూలంగా రాజ్యాంగం ప్రాథమికహక్కుల్ని పరిరక్షించిందని, లౌకికదృక్పథంద్వారా ఈ నిబంధనను వివిధంగా పరిగణిస్తామని శ్రీ సెతల్వాడ్ ప్రకటించారు.

దేశంలో సాంఘిక దురాచారాన్ని నిర్మూలనకు దీనిని మనం బలపరుస్తామని ఆయనే సమాధాన మిచ్చారు.



జనవరి 29 నాడిన రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ రాష్ట్రపతి భవనంలో కేంద్ర మంత్రిగా నియమించబడిన శ్రీ ఫఖరుద్దీన్ ఆలీ అహమద్‌తో పదవీస్వీకరణ రహస్యగోపన ప్రమాణం చేయించారు.

# మండలిలో వ్యతిరేకత

(1వ పేజీ తరువాయి)

బర్గ్ అన్నారు.

భద్రతామండలి సమావేశంలో పాల్గొన వలసినదిగా ఉత్తర, దక్షిణ వియత్నాంలను ఆహ్వానించాలని, వారు పాల్గొనటం చర్చలకు లాభదాయకం కాగలదని శ్రీ గోల్డ్‌బర్గ్ తమ ప్రసంగంలో అన్నారు.

ఉత్తర, దక్షిణ వియత్నాంలు, చైనా పాల్గొనకపోవటంచేత, వియత్నాంపై చర్చ జరిపేందుకు మండలి అనువైన స్థలం కాదని తమ ప్రభుత్వం భావిస్తున్నదని ఫ్రెంచి ప్రతినిధి శ్రీ ఎం. పెడ్సా అన్నారు. మండలిలో వియత్నాం సమస్యపై ఒక పరిష్కారం సాధించటంగూడ అసంభవమని ఆయన పేర్కొన్నారు.

పట్టి చర్చలతోనే మండలి సమావేశం ముగిసే ప్రమాదం వున్నదని ఫ్రెంచి ప్రతినిధి ప్రకటించారు.

### గోల్డ్‌బర్గ్ ప్రకటన

వియత్నాం సమస్యను చర్చించేందుకు మండలి సమావేశం ఏర్పాటు చేయాలని కోరటంద్వారా శాంతిసాధనకే అమెరికా అధికప్రాధాన్యత యిస్తున్నట్లు ఋజువు అవుతున్నదని శ్రీ గోల్డ్‌బర్గ్ అన్నారు. అమెరికా తయారుచేసిన ముసాయిదా తీర్మానంలో వియత్నాం సమస్యను శాంతికంగాకాక, శాంతియుతంగానే పరిష్కరించాలనే భావం స్పష్టంగా కనబడుతున్నదని ఆయన వివరించారు.

ఎటువంటి షరతులు లేకుండా 1954, 1962 జెనీవా ఒప్పందంమేరకు వియత్నాం సమస్యపై సంభాషణలు జరపాలని అమెరికా కోరుతున్నట్లు శ్రీ గోల్డ్‌బర్గ్ ప్రకటించారు.

వియత్నాం విభజనకు, విదేశదళాల ఉపసంహరణ, రెండు భాగాల కలయికకు అనువుగా ఎన్నికలు జరగాలనీ, యీ ఏర్పాట్లు జరిగేటట్లు చూసేందుకు అంతర్జాతీయ కంట్రోలుసంఘం ఏర్పాటు చేయాలని 1954, 1962 జెనీవా ఒప్పందాలు సూచిస్తున్నాయి.

సమితిలోని తటస్థసభ్యులు వియత్నాం సమస్యపై రాయబారాలు జరపాలని సోవ్ చేసిన సూచనను అమెరికా బలపరుస్తున్నదని, అమెరికా తయారు చేసిన ముసాయిదా తీర్మానంలో యిది వున్నదని శ్రీ గోల్డ్‌బర్గ్ అన్నారు.

### రష్యా ప్రాతికూల్యం

వియత్నాం సమస్య చర్చించటానికి మండలి సమావేశం కావటాన్ని తమ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నదని సోవియట్ ప్రతినిధి శ్రీ ఫెడరెంకో అన్నారు. వియత్నాం సమస్య జెనీవా ఒప్పందంమేరకు పరిష్కరించబడాలన్న ఉత్తర వియత్నాం వాదనతో తాము అంగీకరిస్తున్నామని ఆయన ప్రకటించారు.

నిజానికి జెనీవా ఒప్పందం ప్రకారం వియత్నాం సమస్యను పరిష్కరించటం అమెరికాకు యిష్టం లేదనీ, దక్షిణ వియత్నాంలోని జాతీయ విమోచనమండలి ప్రాతినిధ్యం వహించనందే యీ సమస్య పరిష్కారం కాజాలదనే అంశాన్ని అమెరికా విరాకరిస్తున్నదనీ రష్యా ప్రతినిధి స్పష్టం చేశారు.

# జైపూర్ కాంగ్రెస్ సభలు: చురుకుగా యేర్పాట్లు

## "నెహ్రూనగర్" అవతరణ

జైపూరు, ఫిబ్రవరి 1—కాంగ్రెసు మహాసభలు జరుగనున్న నెహ్రూనగర్‌లోని ఏర్పాటులను స్వయంగా పరిశీలించుటకు, రాజస్థాన్ ముఖ్యమంత్రి, శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ముఖ్యమంత్రితోపాటు, ఇతర మంత్రులు అధ్యక్షులు శ్రీ హరిదేవ్ జోషి కూడ వెళ్లారు. ఏమైన నిర్ణయాలు సభ సమావేశం అయ్యే సందిలిని, వీరు తుది చేశారు. ఇందులోనే బహిరంగ సమావేశం జరుగుతుంది. ప్రతినిధులకు, 500 డేరాలు, వేయిమంది స్వచ్ఛంద సేవకులకు డేరాలు, ప్రదర్శన మైదానంలో నిర్మించారు. దీపాలు, నీటి వసతులను గూడా యేర్పాటు చేయటం జరిగింది. ఇవన్నీకూడా ముఖ్యమంత్రిచూశారు. సందిలో విషయ నిర్ణయ సభ జరిగే భాగం కప్పటం జరిగింది. వేదిక కూడా నిర్మించటం పూర్తి అయింది. వేదిక మొకభాగం జైపూర్ పరిసరాలకు సంబంధించిన చిత్రాలతో అలంకరించారు.

రాతితో నిర్మిస్తున్న పెద్ద సింహ ద్వారం కూడా దాదాపు పూర్తి అయింది.

### లక్నోనుంచి ప్రత్యేక రైలు

జైపూరు కాంగ్రెసు సభలకు ప్రతినిధుల కొరకు ప్రత్యేక రైలు లక్నోనుంచి ఫిబ్రవరి 8 వ తేదిన బయలుదేరుతుంది.

# మార్కెట్ ధరలు

## హైదరాబాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 2 కె. బయ్య ప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

| | |
|---|---|
| 1. తెల్ల జొన్నలు | |
| 2. చస్తి జొన్నలు | |
| 3. పచ్చ జొన్నలు | |
| 4. సమపు | 90—130 |
| 5. కందులు | 78— 84 |
| 6. ఎర్రకందులు (చిన్నవి) | 72— 75 |
| 7. పెసలు | 90— 92 |
| 8. మినుములు | 78— 82 |
| 9. లంకలు | |
| 10 శనగలు | 112—113 |
| 11. ఉలవలు | 61— 64 |
| 12 బెల్లము | 38— 48 |
| 13 మిర్చి | 140—280 |
| 14. చింతపండు | 100—200 |
| 15. ఉల్లిగడ్డ | 14— 23 |
| 16. గోధుమలు | |
| 17. ఎర్ర గోధుమలు | |
| 18. మక్క గోధుమలు | |
| 19. కుసుమలు | 95—100 |
| 20. నువ్వులు | 160—190 |
| 21. ఇలాతి పలుకుచిన్నది | 134—135 |
| 22. ఇలాతిపలుకు పెద్దది | 188—190 |
| 23. ఆముదాలు | 100—105 |
| 24 ప్రతి గింజలు | 64— 65 |
| 25 మంచినూనె | |
| 26. పెద్ద కందిపప్పు | 108—110 |
| 27. చిన్న కంది పప్పు | 95— 99 |
| 28. మినపప్పు | 100—104 |
| 29. పెసరపప్పు | 118—120 |
| 30 శనగపప్పు | |
| 31 సిరికవగపప్పు | 75— 85 |
| 32. అల్లపప్పు | |
| 33 ధనియాలు | 200— 240 |
| 34. ఇలాతికాయ | |

## వెండి మార్కెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 2: సముద్రాల రామచెట్టిగారి చంద్రయ్య, వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్ హైదరాబాద్, పాన్ నెంబర్ 43080

1. వెండి 1 కిలోగ్రాము రు 365—0
2. వెండి 10 గ్రాముల రు 3—7

## మద్రాస్ మార్కెట్

### వెండి ధరలు

మద్రాసు ఫిబ్రవరి 2

| | |
|---|---|
| వెండి కిలోగ్రాం | రు 385—0 |
| వెండి చిల్లర ధరలు 10 గ్రా | రు 3—9 |

### వేరుశెనగనూనె

| | |
|---|---|
| మద్రాసు గడ్డంగిపట్టి చిల్లరగా 100 కిలోగ్రాములు రేటు | రు 330—0 |

### వేరుశెనగకాయలు

| | |
|---|---|
| 100 కిలోగ్రాముల చైనాపట్టా | రు. 131—0 |

### ఆముదం

| | |
|---|---|
| 100 కిలో గ్రాముల కువలూరు | రు 270—0 |

### కొబ్బరినూనె

| | |
|---|---|
| లవ్ ఎం ఎవ్ | రు 89—0 |
| గోవ్ | రు 88—0 |
| బా | రు 88—0 |

### పేరుశెనగపిండి

| | |
|---|---|
| 2 కిలోల బస్తా | రు 38 50 |

# మండలిలో సాంఘిక భద్రతా చర్యలు

## సోవియట్ ప్రతినిధివర్గం ప్రశంస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—సాంఘిక భద్రత చర్యలు తీసుకోడంలో భారత్ మంచి అభివృద్ధిని సాధించిందని ఆదర్ బైజాన్ సాంఘిక భద్రతాశాఖ మంత్రి ప్రముఖం భారత్‌లో పర్యటిస్తున్న సోవియట్ ప్రతినిధివర్గ వాయుకురాలు శ్రీమతి నేడీహామెడోవా విన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

భారత్ సాంఘిక భద్రతా శాఖ ఆహ్వానంపై వచ్చిన ఈ ప్రతినిధివర్గం దేశంలో 2 వారాలు పర్యటన ముగించుకొన్నారు.

ఈ ప్రతినిధివర్గం ఇక్కడ వున్న సమయంలో భారత్ సాంఘిక భద్రతాశాఖ మంత్రిని, ఇతర అధికారులను కలుసుకొని ఈ దేశంలో తీసుకున్న సాంఘిక భద్రతా చర్యలను గురించి చర్చించింది

ప్రజా సంక్షేమంపట్ల భారత్ ప్రభుత్వం విశేషశ్రద్ధనుకుల్లు చూపుతున్నందుకు తమ ప్రతినిధివర్గం హర్షిస్తున్నదని శ్రీమతి నేడీమెడోవా పేర్కొన్నారు

భారత్ సాంఘిక భద్రతా శాఖ 1 వ్వర సంవత్సరాలలో గణనీయమైన కృషి చేసిందన్నారు. రష్యాలో సాంఘిక భద్రతా చర్యలను ఆమె వివరించారు

---

త్రివేంద్రం, ఫిబ్రవరి 1: కేరళ సంఘం సీపీ బ్రహ్మానందం తిరిగి పరిశీలించేందుకు హైకోర్టు న్యాయమూర్తిని నియమించాలన్న వాన్ కోర్టు ఉద్యోగుల అభ్యర్థనను గవర్నర్ శ్రీ జైన్ నిరాకరించారు.

# జెనీవా సభను ఏర్పాటు చేయాలి

## పుల్ బ్రైట్ సూచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 1: ఇండో చైనా వంటి 1954 జెనీవా సమావేశంవంటి దానిని తిరిగిపిర్పాటుచేసి వియత్నాంసమస్యకు పరిష్కార మార్గం కనుగొనాలని అమెరికా సెనేటర్లో విదేశ వ్యవహారాల సంఘం అధ్యక్షుడు విలియం పుల్‌బ్రైట్ అన్నారు.

### హనోయ్ నిరసన

హాంకాంగ్: తన భూభాగంపై అమెరికా విమానదాడులు పునఃప్రారంభించటంపట్ల ఉత్తరవియత్నాం తీవ్రనిరసన తెలిపింది.

యుద్ధాన్ని తీవ్రం చేయటంవల్ల కలిగే పరిణామాలన్నిటికీ అమెరికాయే పూర్తిగా బాధ్యతవహించవలసి ఉంటుందని, అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘానికి పంపిన సందేశంలో హనోయ్ ప్రభుత్వం పేర్కొన్నది.

### ఉథాంట్ వ్యాఖ్య

ఐక్యరాజ్యసమితి: ఉత్తరవియత్నాంపై అమెరికా విమానదాడులను తిరిగి ప్రారంభించినందువల్ల పరిష్కారానికై దవుత్యకృషికి ఆంతరాయం కలిగిందని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ వ్యాఖ్యానించారు.

# 17 అక్షాంశ రేఖకు ఉత్తరంగా అమెరికా సైనిక దాడులు

సైగాన్, ఫిబ్రవరి 1: ఉత్తరవియత్నాంలోని ప్రధాన కేంద్రాలపై తిరిగి సైనిక దాడిని ప్రారంభించిన నిమిషాట అమెరికా విమానాలు 17 వ అక్షాంశరేఖకు ఉత్తరాన గల స్థావరాలపై బాంబుల వర్షం కురిపించాయి.

నిన్న యీ బాంబులదాడి తిరిగి ప్రారంభమైంది. తొలిరోజున మూడు అమెరికన్ విమానాలు ధ్వంసమయ్యాయని సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు. అయితే అమెరికన్ విమానాలను కూల్చివేశామని ఉత్తర వియత్నాం ప్రకటించింది.

అమెరికా నౌకాదళ విమానాలు, నౌకాదళ బాంబర్ విమానాలూ ఉత్తరవియత్నాంలోని దక్షిణప్రాంతంలో వంతెనలపైనా, రోడ్లపైనా పరిధి ప్రాంతాలపైనా దాడులు చేశాయని ఒక సైనిక ప్రకటనలో తెలియజేశారు.

ఈ దాడులు ఏవీ హనోయ్‌కి 70 మైళ్ళలోపు జరగలేదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ దాడులవలన దురాక్రమణదారులకు అపమానంతప్ప యింకేమీ లాభం వుండదని మాస్కోలో ప్రధాన పత్రిక ప్రకటించింది.

తమ దురాక్రమణను విస్తరింపచేసుకొనటానికే అమెరికా శాంతిసాధన యత్నాలనే తంత్రాన్ని పన్నినదని ఆ పత్రిక ఆరోపించింది.

ఇంతవరకు దక్షిణవియత్నాంలో గెరిల్లాల పక్షంలోవున్న ప్రధాన రహదారిని తిరిగి ఆక్రమించుకొనటానికి సైనికదళాలు భీకర పోరాటం సాగిస్తున్నాయని వెల్లడించారు.

దక్షిణవియత్నాం దక్షిణతీర ప్రాంతంలో యీ ప్రధాన రహదారికలదు.

100 మైళ్ళపొడవునా జరిగిన ఒక పోరాటంలో 342 గెరిల్లాల శవాలను ప్రభుత్వ దళాలు కనుగొన్నాయని తెలుస్తున్నది.

6,000 మంది అమెరికన్ సైనికులు హెలికాప్టర్లలో యీ దాడి కొనసాగించారు. మొత్తంమీద ప్రభుత్వదళాలకు సంభవించిన నష్టం అంతగా ఎక్కువ వుండదని అంచనా వేస్తున్నప్పటికీ రెండు కంపెనీలలో సైనికులు ఎక్కువమంది హతులైనట్లు తెలుస్తున్నది. ఈ పోరాటంలో అమెరికాదళాలలో బాగుగా దక్షిణకొరియాదళాలు గూడ పాల్గొంటున్నాయి. ఈ రెండు దళాల సంఖ్య కలసి 15,000 మంది వున్నారు.

చైనీయులు విశేషంగావున్న టోంగ్ పట్టణంలో ప్రధాన చైనీయుల సంస్థను దక్షిణవియత్నాం పోలీసులు కనుగొన్నారని తెలుస్తున్నది. ఈ సంస్థవారు చైనాకు అనుకూలంగా పనిచేస్తున్నారట. ఈ సంస్థకు ప్రపంచంలో నలుమూలలా విభాగాలు వున్నాయి.

---

## మావో ప్రవాసం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: చైనా కమ్యూనిస్టు నాయకుడు మావో—సే—టుంగ్ యిప్పుడు విచారగ్రస్తుడై ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. విదేశీయులకు స్వాగతం యిచ్చినప్పుడు ఆయన తమ విచార వదనాన్ని దాచుకొనటం లేదని హాంకాంగ్ టైగర్‌స్టాండర్డ్ పత్రిక వ్రాసింది.

పెకింగ్‌కు వాయవ్య దిశగా 25 మైళ్ళ దూరంలో మావో ఏకాకిగావున్న ఒక భవనంలో నివసిస్తున్నారు.

ఈ భవనాన్ని రహస్యంగా ఉంచారు. దాని పేరు 'న్యూపెకింగ్'. చైనాలో ఎక్కువ మందికి దీని విషయమే తెలియదని యీ పత్రికలో ఒక రచయిత వ్రాశారు.

ఈ భవనానికి పటిష్టమైన రక్షణదళం కావలాఉంటున్నది. పిల్‌బాక్సులు, విమానవిధ్వంసక శతఘ్నులతో యీ భవనం కావలా కాయబడుతోంది. దీనిని కావలా కాస్తున్న సైనిక దళంలో 500 మంది సైనికులు ఉన్నారు. ఈ దళాలకు అధిపతులుగా చైనా సేనలోని అధికారులు పని చేస్తున్నారు.



జనవరి 30 వ తేదీన గాంధీజీ వర్ధంతి సందర్భంగా రాజఘాట్‌లో గాంధి సమాధి వద్ద జరిగిన ప్రార్థనలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుసేన్, ప్రధాని మొదలయినవారు పాల్గొన్నారు.

వెనుకబడిన దేశాల

# అధిక జనాభా సమస్య పరిష్కారం: అమెరికా తోడ్పాటు

## — జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 2:

వెనుకబడిన దేశాలలో కుటుంబ నియంత్రణ సమస్యలను పరిష్కరించడంలో సహాయపడడానికి అమెరికా సిద్ధంగా ఉన్నదనీ, అయితే ఫలానా విధానాన్ని అవలంబించాలని ఏ దేశాన్నీ తాము బలవంతం చేయమనీ అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ప్రకటించారు.

కాంగ్రెసుకు జాన్సన్ విన్న వించిన వినోద సహాయ విజ్ఞప్తిలో పై విధంగా పేర్కొన్నారు.

క్రిందటి నెం 1వ తేదీన జాన్సన్ ఇచ్చిన హామీల పంపత్సర సందేశంలో, ఆయాదేశాల ఆహార సమస్యను తీర్చడానికి తమ దేశం చేసే సహాయాన్ని వివరిస్తూ, జనాభా పెరుగుదలను నిరోధించే కార్యక్రమాలకు సహాయం చేయగలమని వెల్లడించారు.

జాన్సన్ విన్న కాంగ్రెసుకువంపిన సందేశంలో యీ విధంగా పేర్కొన్నారు: వెనుకబడిన దేశాల అధిక జనాభా సమస్యను పరిష్కరించడంలో సహాయపడడానికి మనం సిద్ధంగా ఉన్నాం. అయితే ఈ సమస్య విషయంలో ఫలానా విధానాన్ని అవలంబించాలని ఏ దేశాన్నీ మనం కోరం. అలా కోరకూడదు. అది జాతికి, వ్యక్తులకు, సంబంధించిన విషయం. దానిలో మనం జోక్యం చేసుకోకూడదు ఏ సందర్భంలో అయినా ఇతరులు కోరితేనే మనం సహాయం చేస్తాం. పైగా ఈ సహాయాన్ని పలు దారులకు, శిక్షణకు, పరిశోధనకు, విద్యా పరికరాలకు మాత్రమే వినియోగించవలసి ఉంటుంది. జనాభా విధానం కుటుంబానికీ, దేశానికీ, సంబంధించిన సమస్య. దాని నిర్ణయాలు తీసుకున్న తర్వాత, సహాయం చేయడానికి మనం సిద్ధం కావాలి".

అమెరికా కన్న ధన సహాయాన్ని గర్భ నిరోధక పరికరాల తయారీకిగాని, కొనుగోలుకుగాని వినియోగించరాదని ఆదేశాలు చెప్పారు.

## కె. వి. యస్. శర్మ ఆకస్మిక మృతి

### ప్రముఖ సినీనటుడు

విజయవాడ, ఫిబ్రవరి 2: ప్రఖ్యాత నాటక, సినీనటులు శ్రీ కలవలపు వెంకటసుబ్బ రామశర్మ (కె.వి.యస్. శర్మ) ఈ తెల్లవారు ఝామున సుమారు 2—15 నిముషాలకు హఠాత్తుగా తమ నివాస గృహంలో మరణించారు. ఫిబ్రవరి 5వ తారీఖున ఇక్కడ ప్రదర్శించబడ్డున్న 'కైర్వాన్' నాటకానికి రాత్రి సుమారు 1—30 గంటలవరకు రిహార్సలు చేసి ఇంటికి చేరిన అరగంటలో ప్రాణం విడిచారు.

శ్రీ శర్మకు ఒక్కతే కుమార్తె. నాలుగు సంవత్సరాలు. భార్య, నలుగురు పెంపుడీపిల్లలు, తల్లి ఉన్నారు. ఆయనవయస్సు 45 సంవత్సరాలు

ఆయన ఇప్పటికి సుమారు 70 చిత్రాలలో నటించారు. మొదటినటించినచిత్రం 'చంద్రహారం', తరువాత నటించిన 'ఆమె సందేశం' పేరాశిమిస్య మొదలగు చిత్రాలలో నటించి పేరుప్రఖ్యాతులు గడించారు. విజయవాడలో ప్రస్తుతం ప్రదర్శింపబడుతున్న 'అడబ్రతుకులో' నటించారు.

# క్రీడారంగం

## ఇంటర్ రైల్వే క్రికెట్

### రైలేబోరు జట్టుచే 405 పరుగులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2. ఇక్కడ జరుగుతున్న ఇంటర్ రైల్వే క్రికెట్ పోటీలో నిన్న కలకత్తా పోర్ట్ కమిషనర్స్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. రైల్వే బోర్డు జట్టు 405 పరుగులు చేసింది

రైలే జట్టు మొన్న 294 పరుగులు చేసింది. నిన్న లంచ్ సమయానికి కొంచెం ముందుగా అంతా అవుటయ్యారు.

మొన్న 134 పరుగులు చేసిన బిలి సింబాల్‌కరీ నిన్న మరి 33 పరుగులు చేసి అవుటయ్యారు

### రంజీ ఫైనల్స్‌కు బొంబాయి జట్టు చేరిక

బొంబాయి, ఫిబ్రవరి 2. రంజీట్రాఫీ ఫైనల్స్ పోటీలో 18వ సారిగా బొంబాయి జట్టు ఫైనల్స్‌కు చేరుకున్నది నిన్న తూర్పు సెంటరు జట్టును వోడించి బొంబాయి జట్టు ఫైనల్స్‌కు చేరింది. ఫైనల్స్ పోటీ శనివారము జరుగుతుంది

### ఈతలో 6 ఏండ్ల బాలునికి స్వర్ణపతకం

పోర్ట్స్‌మవుత్ (ఇంగ్లాండ్) ఫిబ్రవరి 2. గారీపెటెట్ అనే 6 ఏండ్ల బాలుడు, బ్రిటిష్ అమెచ్యూర్ స్విమ్మింగ్ అసోసియేషన్ వారి వజ్రోత్సవపతకాన్ని గెల్చుకుని అందరికీ విస్మయం కలిగించాడు.

గంటసేపు జరిగిన పోటీలో అతడు 100 గజాలు దూరాన్ని పూర్తి దుస్తులు ధరించి 4 నిముషాలలోను, 1000 గజాలు 30 నిముషాలలోపులోను ఈదవలసి ఉంది

---

## పుగ్గురు పిల్లల తల్లి ఆత్మహత్య

హైదరాబాద్, ఫిబ్రవరి 2: సోమవారం నాడు చిలకలగూడలో శ్రీమతి నళిని అనే ఆమె (వయస్సు 28) బట్టలకు విస్పు అంటించుకుని ఆత్మహత్య చేసుకున్నది. ఈమె పుగ్గురు పిల్లల తల్లి. ఇంట్లో తగాదాలే ఈ విషాద సంఘటనకు కారణమని పోలీసులకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.


## కావలెను

పెలిపోస్ ఆపరేటర్లు, టెలిగ్రాఫిస్టులు, సిగ్నలర్స్, వైర్‌లెస్ ఆపరేటర్లు ఉద్యోగములకు ట్రైనింగ్ యివ్వబడును. పూర్తి వివరములకు విద్యార్హతలు తెలుపుతూ 25 పైసలు పంపవలెను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్(Regd & Recognised) ఇన్స్టిట్యూట్, రాజమండ్రి—2

## కావలి సబుజడ్జి వారి కోర్టులో A. S. 113/65

అప్పీలెంట్లు: కుప్పచ్చి సుబ్బయ్య వగైరా రెస్పాండెంట్లు: మందాల రామయ్య వగైరా ఈ నంబరు 3వ రెస్పాండెంటు కె. ఆర్. వెంకట్రామన్, 5 రెస్పాండెంటు కే వీరాకృష్ణయ్యగారలు పై కోర్టుకు పోజరయి ఆర్డేసులు తెల్పుకొనుటకు 24—2—1966 తేది ఉ. 11 గంటలకు వాయిదా వేయబడినది

వి. వి. సుబ్రహ్మణ్యం, అప్పీలెంట్ల అడ్వకేట్

## భీమవరం డీ॥ మునుసబుకోర్టులో OS 314/64 E. P. 414/64

వాదులు: సాగిరాజు సుబ్బయ్య వగైరాలు.

ప్రతివాదులు: సాగిరాజు సూర్యనారాయణరాజు వగైరాలు. ఈ నెంబరులో ప్రతివాది సాగిరాజు సూర్యనారాయణరాజు నేలు నోటీసులు తీసుకోకుండా avoied చేస్తూయున్నాడు. 1వ ప్రతివాది appearance నిమిత్తము ది 7—2—1966 సంవత్సరం తేదిని వాయిదా. ఆలోగా హాజరు కానియెడల exparte చేయబడును.

D.L. Narasimharao, B.A.B L.,
Advocate for DHR'S

భీమవరం, 10—1—66.

## కొగిజేడు గ్రామ పంచాయితీ వెండిరు నోటీసు

ఒంగోలు తాలూకా, కొగిజేడు గ్రామములో యీ క్రింది పనులు చేయుటకు పిల్చి వెండర్లు కోరబడుచున్నవి. వెండరు చేయువారు ధరావత్తులు చెల్లించి వెండరు ఫారముతో హాజరుపరచెను.

1. శివాలయం మండి — చెరువు వరకు గ్రావెలోడ్డు వేయుట.
   ఎస్టిమేటు: రు. 2500—
   ధరావత్తు: రు. 125—
2. భక్తధర్మస్వామి దేవాలయమునుండి,— బ్రహ్మంగారి మఠం వరకు గ్రావెలు రోడ్డు వేయుట.
   ఎస్టిమేటు: రు. 3200—
   ధరావత్తు: రు. 160—
3. శివాలయంవద్ద కనిగిరాళ్ల కల్వర్టుకట్టుట.
   ఎస్టిమేటు: రు. 650—
   ధరావత్తు: రు. 35—
4. మానం సర్వారెడ్డి మాగాణివద్ద కనిగిరాళ్ల కల్వర్టు.
   ఎస్టిమేటు: రు. 650—
   ధరావత్తు: రు. 35—

వెండర్లు 10—2—66 తేది మధ్యాహ్నము 3 గంటలు. అదేరోజు 4 గంటలకు వెండర్లు తెరువబడును. వివరములు ఆఫీసు పనివేళలు కాలములో పంచాయితీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం) రామారావయ్య, సర్పంచి,
గ్రామపంచాయితీ, కొగిజేడు, 27—1—66.

MMGI

ఇప్పుడు మొదటి 10 లో ఉంది

ఐదేళ్ల క్రితం మొదటి 20 లోనే లేదు

MMGI వారి మొత్తం ప్రీమియము 1963 నుండి 1964 సంవత్సరంలో 27 శాతము ఎక్కువైంది. ప్రీమియంల ఆదాయము 41 శాతాన్ని అనుసరించి చూస్తే పెద్ద పెద్ద ఇన్సూరెన్స్ కంపెనీలలో కన్నా దీని క్లెయిమ్ కార్యాలు అతి తక్కువ.

MMGI వేగ అతకదేశంలో అతి త్వరగా అభివృద్ధి పొందుతూన్న ఇన్సూరెన్స్ కంపెనీ అయింది అంటే పాలసీలలో వీరు అన్ని క్లెయిములను తీర్చి చెస్తారని కాదే ప్రత్యేకంగా పేద సహాయం చేస్తారని కాకాదుల తృప్తిపడ్డకనే కారణము.

TVS

మద్రాసు మోటార్ & జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

52 పీటర్స్ రోడ్డు, మద్రాసు-14

ఆఫీసులు: కెంగళాతి-కొంగళాతి-బద్రాతి-పంకర్తా-రోయంబత్తూరు కాల్పిన్-కడలాతి-అవనగిరి-గోవా-పాల్గి-మదురై-మంగళూరు పెద్దాతి-రేం-తిరుచ్చిరాతి-తిరువనంతపురి-తిరువళ్ళూరి-త్రివేంద్రపు పెద్దాతి-విజయవాడ-విశాఖపట్నము.

# ఇంగ్లీషుకు అధికార సహభాషా ప్రతిపత్తి

## మద్రాసు విశ్వవిద్యాలయ విద్యార్థుల సభలో కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా హామీ

మద్రాసు, ఫిబ్రవరి 1 హిందీనే అధికార భాషగా హిందీ భాషేతర రాష్ట్రాలు అంగీకరించేవరకు ఇంగ్లీషు అధికార సహ భాషగా ఉంటుందని కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం సి చాగ్లా ఇక్కడ హామీ యిచ్చారు

తాము భారత ప్రభుత్వంలో ఉన్నంత కాలం పై హామీకి కట్టుబడి ఉంటామని, హిందీ మాట్లాడేవారు, హిందీ భాషేతరు లనే భేదము చూపనని కూడా శ్రీ చాగ్లా ప్రకటించారు.

హిందీభాష పరిజ్ఞానము లేకపోవడము ఉద్యోగాలు సంపాదించుకోవడానికి ఏవిధం గాను అవరోధము కాదని కూడా ఆయన తొక్కి వక్కాణించారు.

యూనివర్శిటీ సెంట్రిక్ ఆడిటోరియంలో విశ్వవిద్యాలయ విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ శ్రీ చాగ్లా యింకా అన్నారు

వర్తమాన భారతదేశము విద్యార్థులలో ప్రతిబింబిస్తున్నది ప్రణాళికనేది ఏ ఒక వ్యక్తికిగాని, పార్టీకిగాని చెందినది కాదు ప్రజలది. ప్రణాళికలో ప్రజలు భాగస్వాములు ప్రజలు ప్రజాస్వామ్య రక్షకులు

మన ప్రణాళికల విషయంలో విద్యార్థులు ముఖ్యమైన పాత్రను నిర్వహించవలసి ఉన్నది. పాకిస్తాన్‌తోటి యుద్ధము జరిగినప్పుడు యువకులు దురాక్రమణదారు నెదిరించి సమైక్యతను చూపించారు అది ఒక యుద్ధము మాత్రమే మరొకవిధమైన యుద్ధాన్ని ఎదుర్కోవలసి ఉన్నది. అదేమంటే దేశంలో దారిద్ర్యాన్ని నిర్మూలించడము.

రాజకీయాల్లో విద్యార్థులపాత్ర ఏమిటి ? అన్న ప్రశ్న తరచు వస్తుంటుంది విశ్వవిద్యాలయములో విద్యార్థుల ప్రధానమైన పని ఏమంటే చదువుకోవడం రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనకూడదు వివిధ రాజకీయ పార్టీల అభిప్రాయాలను విద్యార్థులు పరిశీలించాలి వివిధ సమస్యలను పరిశీలించాలి. అంతేగాని రాజకీయాలలో చురుకుగా పాల్గొనరాదు. వివిధ సమస్యల వెనుక ముందులను చర్చించేందుకు సమయాన్ని వినియోగించుకోవాలి.

దేశానికి సేవచేయడం ప్రతి విద్యార్థికి విద్యుక్త ధర్మము దేశానికి సేవచేయడానికి విద్యార్థులకు అధ్యయనేతర కార్యకలాపాలు గొప్ప అవకాశాన్ని యిస్తాయి లౌకిక సమయాన్ని వినియోగించుకోవటమును విద్యార్థులు నేర్చుకోవాలి

దేశ నెదుర్కొంటున్న పెక్కు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరి సహాయము అవసరము జాతీయ విధానాలలోను, సమాజాభివృద్ధి కార్యక్రమాలలోను పాల్గొనాలి గ్రామీణప్రజల పరిస్థితిని మెరుగుపరచేందుకు విద్యార్థులు సహాయపడాలి ఇందుకు విద్యార్థులు జట్లుగా ఏర్పడి, తీరిక సమయాలలో గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలను, రోగాల నిర్మూలన కార్యక్రమాలను చేపట్టాలి ప్రజలకు ఆరోగ్యసూత్రములను బోధించడము అంత కష్టముకాదు. ఇంగ్లీషు భాషేతరులనానికి ఎక్కువ ప్రాధాన్యతనివ్వండి హిందీ అధికార భాషగా వున్నప్పుడు కూడా ఇంగ్లీషు భాషాధ్యయనం కొనసాగుతుంది ఇంగ్లీషును వదులుకోవడము ఆత్మహత్యా సదృశమే బయటి ప్రపంచాంతం మనకు సంబంధము లేకుండా చేసుకోవడం పొరపాటు కాగలదు హిందీ ఎక్కువమంది ప్రజలు మాట్లాడే భాష ఇంగ్లీషు భాషలో వున్నంత సాహిత్యసంపద హిందీలో లేదనడం నిజమే అయితే హిందీని యితరులపై రుద్దడము తప్పు కాగలదు

సభకు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా లక్ష్మణస్వామి మొదలియార్, ముఖ్యమంత్రి శ్రీ యం భక్తవత్సలం ప్రభృతులు హాజరయ్యారు సభాప్రారంభంలో శాసన సభ్యుడు శ్రీ పి రామచంద్రన్ స్వాగతం చెప్పారు ప్రెసిడెన్సీ కళాశాల విద్యార్థి శ్రీ యు చంద్రశేఖరయ్య వందన సమర్పణ చేశారు.



జనవరి 30 వ తేదీన స్వాతంత్ర్యయోధుల సంస్మరణ దినమునాడు న్యూఢిల్లీలో గాంధి సమాధి వద్ద రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, కేంద్ర మంత్రులు, మూడు సైనిక శాఖల అధినేతలు, తదితర ప్రముఖులు స్వాతంత్ర్యయోధుల సంస్మరణార్థం రెండు నిమిషాలపాటు మౌనం అవలంభించారు

# లోక్ సభకు ఇందిర పోటీ

## పంజాబ్ ముఖ్యమంత్రి ఆహ్వానం

చండీఘర్, ఫిబ్రవరి 1 బకవంజాబ్ నియోజక వర్గంనుండి లోకసభకు ఎన్నికకు నిలుచవలసిందిగా తాము ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కోరినట్లు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ నేడిక్కడ వెల్లడించారు శ్రీమతి గాంధి కొరకు ఒక స్థానాన్ని ఖాళీ చేయటానికి లోకసభలోని ఒక పంజాబ్ సభ్యుడు ఆంగీకరించినట్లు ఆయన వెల్లడించారు అయితే ఆ సభ్యుని పేరుమాత్రం ఆయన చెప్పలేదు.

—o—

## ఆసియా, ఆఫ్రికా రాజ్యాలలో హంగరీ ప్రధాని పర్యటన

వియన్నా, ఫిబ్రవరి 1 . హంగరీ ప్రధాన మంత్రి శ్రీ గ్యులాకెల్లాయి ఆఫ్రికా, ఆసియా రాజ్యాలలో నెలరోజులపాటు పర్యటించే నిమిత్తం నేడు ఆరబ్‌రిపబ్లిక్‌నకుబయలుదేరివెళ్లనని బుడాపెస్ట్ రేడియో ప్రకటించినది.

శ్రీ కెల్లాయి వెంట విదేశీ వాణిజ్యమంత్రి శ్రీ జోసెఫ్ బిరో ఉన్నాడు

ఆయన ఇథియోపియా, టాంజనియా, కువైట్ కూడా పండిర్శిస్తారు.

# తాష్కెంట్ ప్రకటనపై మంత్రుల స్థాయి చర్చ

## పాక్ సమాధానం కోసం భారత్ నిరీక్షణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 . తాష్కెంట్ ప్రకటనను అమలు జరపడానికి తీసుకొనదగు చర్యల గురించి చర్చించే నిమిత్తం మంత్రుల స్థాయిలో సమావేశం జరగాలన్న తన ప్రతిపాదనపై పాకిస్తాన్ సమాధానం కోసం భారత ప్రభుత్వం ఎదురు చూస్తున్నదని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు

ఈ సమావేశం ఢిల్లీలో గాని రావల్పిండిలో గాని ఈ నెల మొదటివారంలోనే జరగాలని భారత్ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది.

### ఉ థాంట్ నివేదిక

ఒక పర్యాయం మాత్రమే భారత్ పాకిస్తాన్ సరిహద్దుల్లో, యుద్ధ విరమణ ఉల్లంఘన జరిగినట్లు, సమితి పరిశీలకులు, తెలియచేశారని, ప్రధాన కార్యదర్శి శ్రీ ఉ థాంట్, నేడు పేర్కొన్నారు జనవరి 15 వ తేదీన విడుదల చేసిన కిందటి నివేదికలో, సరిహద్దు పొడుగునా, పర్యవేక్షణంగా, ఉద్రిక్తత సడలినట్టు శ్రీ ఉ థాంట్ తెలియచేశారు నేడు భద్రతా మండలికి సమర్పించిన వ్రాతమూలక మైన నివేదికలో పరిశీలకులు, యుద్ధ విరమణ ఉల్లంఘన జరిగిన ఒక్క సంఘటన మాత్రమే ధ్రువపరిచారని, ప్రధాన కార్యదర్శి నివేదించారు.

—o—

## సర్వోదయ కార్యకర్త ప్రపంచ పాదయాత్ర

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—ఉత్తరప్రదేశ్‌కు చెందిన 46 ఏండ్ల వయస్సు గల సర్వోదయ కార్యకర్త శ్రీ మాన్‌సింగురావత్ సుప్రభావన లక్ష్యం సాధనకు పాదచారుడై మొన్న ఇక్కడ నుంచి ప్రపంచ యాత్ర ప్రారంభించారు. మొన్న సాయంత్రం ఇక్కడ మహాత్మాగాంధి వర్ధంతి సందర్భంగా రాజ ఘాట్‌వద్ద జరిగిన ప్రార్థనలకు ఆయన హాజరయ్యారు

ప్రపంచ ప్రజలమధ్య సుహృద్భావం, అహింసాపాన అవశ్యకతపై గాంధిజీ సందేశాన్ని శ్రీ రావత్ ప్రచారం చేస్తారు

## జమ్మూలో పాఠ్య పుస్తకాల దహనం

జమ్మూ, ఫిబ్రవరి 1 జమ్మూ—కాశ్మీర్ ప్రభుత్వం మాధ్యమిక, ప్రాథమిక తరగతులకు నిర్ణయించిన కొన్ని పాఠ్యపుస్తకాలను విద్యార్థి కాంగ్రెస్ వారు నిన్న ఇక్కడ తగులబెట్టారు.

పాఠ్యపుస్తకాలలో తప్పుడు సమాచారం వుందని విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ భీమ్‌సింగ్ పత్రికా విలేకరులకు చెప్పారు బాలలలో కమ్యూనిజం ప్రచారానికి కూడా వున్న కాలలో సమాచారం వుందని ఆయన అన్నారు.

## ఉత్తర వియత్నాంపై బాంబుల దాడిని భారత్ ఖండించాలి

### ఎన్. సి ఛటర్జీ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 ఉత్తర వియత్నాంపై అమెరికా తిరిగి ప్రారంభించిన బాంబులదాడిని భారత ప్రభుత్వం ఖండించాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. సి. ఛటర్జీ ప్రధానమంత్రిని కోరారు.

ఉత్తరవియత్నాంపై బాంబుల దాడి విషయంలో భారత ప్రభుత్వం ఏ విధానం అవలంబిస్తుందోనని ఆత్రుతతో ఎదురు చూస్తున్న ఆసియారాజ్యాల దృష్టిలో యీ విధానంవలన మనపై గౌరవం పెంపొందగలదని శ్రీమతి గాంధికి వ్రాసిన లేఖలో శ్రీ ఛటర్జీ పేర్కొన్నారు. శ్రీ ఛటర్జీ లేఖను నిన్న పత్రికలకు విడుదల చేశారు

# 66-67 కేంద్ర వార్షిక ప్రణాళిక ఖరారు

## పెట్టుబడి 2050 కోట్లకు మించే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 : 1966—67 వార్షిక ప్రణాళికకు ప్రణాళికా సంఘం నేడు తుదిరూపాన్ని యిచ్చింది ఈ ప్రణాళిక పెట్టుబడి 2050 కోట్ల రూపాయలను మించగలదనుకొంటున్నారు

కేంద్ర రంగంలో 1150 కోట్ల రూపాయలు, రాష్ట్ర రంగంలో 926 కోట్ల రూపాయలు పెట్టుబడి ఉంటుంది. రాష్ట్రాలకు కేంద్రం 926 కోట్ల రూపాయల మేరకు సహాయం చేస్తుంది.

## వియత్నాంపై శ్రీ స్వరణ్‌సింగ్‌తో బౌల్స్ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 అమెరికా రాయబారి శ్రీ చెస్టర్‌బవుల్స్ నేడు విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ను కలుసుకొన్నారు

ఉత్తరవియత్నాంపై బాంబుల ప్రయోగం పున.ప్రారంభానికి దారితీసిన పరిస్థితులను శ్రీ బవుల్స్ శ్రీ సింగ్‌కు వివరించినట్లు తెలుస్తున్నది.

## ప్రజల జీవన ప్రమాణాల అభివృద్ధి

### ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ప్రధాని ఇందిరాగాంధి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 : ప్రజల జీవన ప్రమాణాల పెంపుదల అనేదే ప్రభుత్వం ముందున్న బృహత్తర కర్తవ్యమని ప్రధాని ఇందిరాగాంధి నేడిక్కడ అన్నారు.

రిపబ్లికు దినోత్సవాల పందర్భంగా ఇక్కడికి వచ్చిన గిరిజన నాయకుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఎన్నోఏండ్లుగా దేశంలో పెక్కు ప్రాంతాలకు, విద్య, ఆర్థికాభివృద్ధులకు అవకాశాలే లభించలేదని ఆమె అన్నారు అట్టి ప్రాంతాలన్నిటికీ ఇప్పుడా అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం కాంక్షిస్తున్నది ఒక్కొక్క తెగకు నాయకులుగా మీపై గురుతర భారం ఉన్నది. మీ ప్రాంతాలను అభివృద్ధిపరచే కృషికి మీరు తోడ్పడాలి. ప్రభుత్వం కూడా మీతో సహకరిస్తుంది.

భారతదేశం పెక్కురకాల ప్రజలు, భాషలతో కూడినది. ఈ వైవిధ్యానికి మనం గర్విస్తున్నాం అయితే పెద్దజాతి అయిన మనమైక్యంగా ఉండటం అవసరం

గిరిజన నాయకులు శ్రీమతి ఇందిరాగాంధి విల్లు, బాణం మొదలైన కానుకలను సమర్పించారు.

## డిగోల్‌కు హోచిమిన్ విజ్ఞప్తి

1954 జెనీవా ఒప్పందాలరీత్యా సంక్రమించిన బాధ్యతలను పూర్తిగా చేపట్టవలసిందిగా ఫ్రెంచి ప్రభుత్వాన్ని హోచిమిన్ కోరారు

వివిధ రాజ్యాల అధినేతలకు గతవారంలో హోచిమిన్ లేఖలు పంపారు.

## ఉత్తర వియత్నాంకు పూర్తి మద్దతు: సోవియట్ వాగ్దానం

మాస్కో, : ఉత్తర వియత్నాంపై అమెరికా విమానదాడులను తిరిగి ప్రారంభించటాన్ని తీవ్రంగా ఖండిస్తూ, హనోయ్ ప్రభుత్వానికి సోవియట్ పూర్తిమద్దతు అభించగలదని సోవియట్ ప్రభుత్వం వాగ్దానం చేసింది.

శాంతిస్థాపనకై ఉత్తరవియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ కొత్త ప్రతిపాదనలు చేసిన రెండురోజులలోగానే ఉత్తరవియత్నాంపై అమెరికా విమానదాడులను తిరిగి ప్రారంభించటంతో, వియత్నాం యుద్ధంమూర్తం కావటం అమెరికాకు సమ్మతం కానట్లు స్పష్టపడుతున్నదని సోవియట్ ప్రభుత్వం అభిప్రాయపడింది.

## వియత్నాంలో అమెరికా సేనను 5 లక్షలకు పెంచే సూచన

గత క్రిస్మస్‌పూర్వంనాటి స్థాయికన్నా—మరింత తీవ్రంగా వియత్నాం పోరాటం పరిణమించటంతో, ఈ సంవత్సరాంతంలోగా అక్కడ అమెరికన్ బలాల సంఖ్యను 4 లక్షల 72 వేలకు పెంచే పరిస్థితి తప్పదని సైనిక వర్గాలవారు భావిస్తున్నారు






Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor; S. Sambhu Prasad. Phone. Vijayawada 2667 & 660.